జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు * సంపాదకుడు: నెల్లూరు డోలేంద్ర ప్రసాద్ * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd No. H. NL.18
సంపుటి: 61 సంచిక: 4
26-1-1990
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

మద్రాసు బస్టాండు ప్రక్కన, పాతిక లక్షలు విలువచేసే

గిల్డ్ ఆఫ్ సర్వీస్ భవనం స్వాహా?

మద్రాసు బస్టాండు ప్రక్కన, బంగారుతో సమానంగా ధర పలికే 800 అంకణాల విలువైన స్థలాన్ని తమ పరం చేసుకోవడానికి చాలా ఉన్నత స్థాయిలో కుట్ర జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఒక పథకం ప్రకారం జరిగిపోతున్న ఈ దురాక్రమణోదంతంలో ఉన్నతస్థాయిలోవున్న వ్యక్తుల అండలేకుండా వుంటుందా అని సందేహించవలసివస్తున్నది.

జూబిలీ ఆస్పత్రికి పడమరగా; ఆస్పత్రి సూపరింటెండెంట్ బంగళాకు, రెడ్ క్రాస్ భవనానికి మధ్య 800 అంకణాల స్థలం వుంది. గిల్డ్ ఆఫ్ సర్వీస్ అనే సేవాసంస్థ ఆధ్వర్యంలో నాలుగు దశాబ్దాల క్రితం అక్కడ ఒక సేవా కేంద్రం నడుస్తుండేది. స్వర్గీయ పొణకా కనకమ్మ స్ఫూర్తితో శ్రీమతి పొణకా వసుంధరమ్మగారు ఈ సేవా సంస్థను, ప్రక్కన పారిశ్రామిక స్కూలును నిర్వహిస్తుండేవారు. [illegible] స్వర్గీయ సుబ్రహ్మణ్య పేట ఆర్. ఎల్. రెడ్డిగారిచ్చిన రూ 3500ల విరాళంతో ఒక క్రెచి కూడా నడుపబడుతుండేది.

1950 దశకంలో వి.ఆర్. కాలేజి భవనాలు నిర్మించేటప్పుడు స్వర్గీయ ఏసుగ సుందరరామిరెడ్డిగారు, ఆనాటి కలెక్టర్ మొహిబుల్లాగారి సహాయ ప్రకారం ఈ స్థలంలో ప్రస్తుతమైన భవనం కట్టించారు. భవనం పట్టంగా [illegible] నిర్మించబడింది. ఈ గిల్డ్ ఆఫ్ సర్వీస్ కేంద్రం, ప్రక్కనేవున్న ఒక ప్రాథమిక పాఠశాల తదితర సంస్థలన్నింటినీ శ్రీమతి వసుంధరమ్మగారే నిర్వహిస్తుండినారు. ప్రక్కనే రెడ్ క్రాస్ వారి స్కూలుకూడా నడుస్తుండేది. ప్రాథమిక విద్యాలయం, హాస్టలు గ్రాంట్లు రాకపోవడం, ఆ భవనాలను సోషల్ వెల్ఫేర్ ఏ డి ఆఫీసులకు తీసుకోవడం, అధికారుల నుండి ప్రోత్సాహం లేనందువల్ల వసుంధరమ్మలో ఉత్సాహం క్షీణించి, ఆ కార్యరంగంనుండి ఆమె తప్పుకున్నారు.

> జూబిలీ ఆస్పత్రి ప్రహరీ పగలగొడితే
> పోలీసు చర్యలేదు - పట్టించుకున్న వారు లేరు!

> అలనాటి శీనయ్య సేవ సైన్యాధ్యక్షురాలిహోదాలో
> తెలుగు మహిళ సృష్టిస్తున్న అరాచకం!

1976 ప్రాంతంలో, శ్రీ నాగేశ్వరరావు మునిసిపల్ కమీషనర్‌గా వున్నప్పుడు ఈ గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్థలాన్ని, అందులోని భవనాన్ని శ్రీమతి వసుంధరమ్మ మునిసిపాలిటీ స్వాధీన చేశారు. నాగేశ్వరరావుగారు, ఆ భవనంలో మునిసిపాలిటీ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తలపెట్టారు. అయితే ఆయన బదిలీఅయ్యాక ఆ పథకాలు మూలపడిపోయాయి. మునిసిపల్ అధికారులు తమ సుస్థ ఆధీనంలో ఉంచ [illegible] మైన. విశాలమైన స్థలం పూడదీసే సంగతి మర్చిపోయారు. ఈ గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్థలంగాని, ప్రక్కనున్న రెడ్ క్రాస్, కస్తూరిదేవి ప్రాథమిక విద్యాలయస్థలాలుగాని ఏ సి ధర్మోగా వుండగా [illegible]

—కొనసా 7 వ పేజీలో

కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు అప్ప చెప్పనున్నాడా వి పి సింగ్?

ఉగ్రవాదుల తుపాకి పేలుళ్ళలో చిక్కి గింగిరాలు కొట్టుకుంటున్నది. కాశ్మీర్ ఇంక కాపాడలేకున్నది. ఈ రోజు కాశ్మీర్‌కు పర్యాటకులు రావడం లేదు. సర్వత్ర పచ్చదనంతో పరచిన పట్టు తివాచీలు, వాటిపై రంగు రంగుల పూలతోటలు విరబూసే కాశ్మీరు యాత్రికులు గుంపులుగా... రక్తంతో తడిసి మరకలైన వీధులు, తగలబడగా మిగిలిన శిథిల భవనాలు మాత్రమే. నగరాలలో శ్మశాన నిశ్శబ్దం అలముకొనివుంది. పల్లెల్లో కిరాతక రౌడీమూకలు, పక్కల చెట్ల మాటున వర్తమానాలలో తుపాకి మోతలు వినిపిస్తున్నాయి.

> **పాకిస్తాన్ బడ్జెట్‌లో కాశ్మీర్ తీవ్రవాదులకు ప్రత్యేక నిధులు- సరిహద్దుల ఆవల బహిరంగ శిక్షణ- వారి పత్రికలలోనూ రెచ్చగొట్టే వ్రాతలు!**

కాశ్మీరీయ ప్రకృతి సౌందర్యానికే కాదు-ప్రశాంతతకూ నిలయం. పచ్చగా చెప్పాలంటే కాశ్మీరీ ప్రజలు పిరికివాళ్ళ క్రింద లెక్క. వారెప్పుడూ ఉద్యమాలలో కలుగచేసుకోరు; పోలీసులను ప్రతిఘటించరు; అల్లర్లకు దిగరు! కాశ్మీర్ ప్రజల ధైర్య సాహసాలపై పెక్కు జోకులున్నాయి. ఒక కాశ్మీర్ మహారాజు బ్రిటిష వారి హయాంలో స్వంత రక్షణ సైన్యం తయారు చేశాడట. రక్షణ శిక్షణ పూర్తయిన తర్వాత బ్రిటిషు అధికారులకు సందేశం పంపుతూ- నా సైన్యం శ్రీనగర్ నుండి జమ్ము వరకు యుద్ధానికి తరలి వెళ్ళడానికి సర్వసన్నద్ధంగా

> **భారతదేశంలో కాశ్మీర్ అంతర్భాగమని నమ్మే ఒకేఒక ముస్లిం నాయకుడు ఫరూఖ్ అబ్దుల్లాను తొలగించి తీవ్రవాదులకు సహాయం చేశారు!**

వుంది-దారిలో దొంగల బారి నుండి పోలీసు రక్షణ కల్పించడం మేలని అన్నాడట. అదీ, కాశ్మీర్ ప్రజల మనో ధైర్యం తీరు. ఒకవేళ ఎప్పుడైనా, ఏదైనా ఉద్రేకపూరిత ధర్నానో చేస్తే, పోలీసులు లాఠీలు ఝళిపిస్తే చాలు- ఒక్కడు పత్తా దొరక్కుండా పారిపోయేవాడు. గాలిలో కాల్పులంటే, ఇక ఆ ఛాయలకు కూడా పోయేవారు కారు. ఇక పైనా గడచిన రోజుల్లో పోలీసు శాఖలో పనిచేసిన ఒక చిన్న అధికారి, తన సర్వీసులో ఎప్పుడూ రివాల్వర్ చేతపట్టుకో లేదట. మేము చెత్తం వాడిన సందర్భాలూ తక్కువట.

అటువంటిది, ఇప్పుడు సుశిక్షితులు, కరడుగట్టిన యుద్ధనిపుణులయిన భారత సైనికులు మెషిన్‌గన్ ట్రిగ్గర్‌పై వేలుపెట్టి, నగరాలలో తిరుగుతున్నా కాశ్మీరీయులు లెక్కచేయడం లేదు. పైకి దూసుకువస్తున్న గుంపుపై కాల్పులు జరిపినా, ఒకరికి బదులు పదిమంది నేల కొరిగినా మొండితనంతో పైపైకి రావడం తప్ప, వెనుదిరిగే ఆలోచన చేయడం లేదు వారు. వారి మూర్ఖత్వానికి పోలీసులు, సైనికులే విధిలేక వెనుదిరుగుతున్నారు. భయమనేది పోయింది కాశ్మీరులో!

85 కంపెనీల సైన్యాన్ని దించినా కాశ్మీర్‌లో ప్రశాంతత నెలకొనడం లేదు. అక్కడి ప్రజలను పాకిస్తానీ ఉగ్రవాదులు హిప్నటైజ్ చేశారు. ప్రభుత్వం ద్వారా ప్రకటిస్తే ఎవరూ పట్టించుకో వడం లేదు; దాన్ని లెక్క చేయడం లేదు; అదే తీవ్రవాదులు హర్తాళ్ అంటే, ఒక్కరూ ఇళ్ళలో నుంచి రోడ్డుకూడా బయట పెట్టి చూడడం లేదు. ఉగ్రవాదులు ఇదే తొందరని, "భారతీయ జ్యాంకు"ల నుండి కాశ్మీర్ ప్రజలంతా స్వతంత్ర పరిస్థితి వచ్చాకనే పరిష్కారం తెలుస్తుందనే తీవ్రవాదుల ప్రచారం సాగుతున్నదని - సి సి మా లు

> **కాశ్మీర్ ప్రజలను ఉగ్రవాదులు హిప్నటైజ్ చేశారు- వారి దృష్టిలో భారత సైన్యంకూడా విదేశీదే! విడి పోవడమే వారి అంతిమలక్ష్యం!**

మూసివేయడం మానుకున్నారు; వీడియో పార్లర్‌లను మూతవేసేశారు; జాన్ ంటీ షాపులు క్లోజ్ చేశారు; పేకాట మానివేయడమేకాదు - పేకముక్కలు వీధుల్లో పారేశారు; బ్యూటీపార్లర్‌లకు వెళ్ళటం మానుకున్నారు.

సినిమాలు, బార్లపై ఆధారపడి బ్రతికే వారందరూ వీధులపాలైనారు; టూరిస్టుల రాకపోకలు బంద్‌కావడంతో హోటళ్ళు, బోట్ భవనాలు ఖాళీ అయిపోయాయి అక్కడి కార్మికులు పస్తులుంటున్నారు. 'అల్లా కడుపునింపేదాకా ఆకలి కేకలనో, దొంగతనం చేసో, అప్పుతెచ్చుకునో బ్రతకండి'' అన్నది వారికి తీవ్రవాదుల సలహా! తీవ్రవాదులను, వారిచేత ప్రేరేపితులై

—తరువాయి 8 వ పేజీలో

పినాకి శిరం

తికమక పెట్టే
పత్రికల శీర్షికలు

దినపత్రికల శీర్షికలలో కొన్ని పాఠకులను తికమక పెడుతున్నాయి. అందులో వ్యక్తులకు సంబంధించి మరీను! పూర్వం ఎవరో ప్రముఖులైతేనప్ప అలాగే పెద్ద దినపత్రికలలో శీర్షికకెక్కేదికాదు వ్యక్తి ప్రముఖుడు కాకుంటే, వార్త అయినా ప్రాధాన్యత కలిగిందైతే దానితోబాటు వ్యక్తి పేరుకూడా పెద్ద అక్షరాలలో పడడం సాంప్రదాయం. ఇటీవల కొంత సడలినా, ఇప్పటికీ 'హిందూ' ఆ స్థాయి దగ్గరగా పాటిస్తున్నది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సెన్సేషనలిజంతోనే ప్రారంభమైనదనుకోండి! తెలుగు దినపత్రికలు వార్తా ప్రాధాన్యాన్ని, వ్యక్తిస్థాయి, విలువనుబట్టి ప్రాముఖ్యత నిచ్చేవి. తెలుగు దిన పత్రికలంతే అప్పుడువుండినవి-ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభలేగదా! వార్తా పత్రికా లోకంలో ఆంధ్రపత్రిక కట్టుకున్న సాంప్రదాయక మడినిపడలేదు కాబట్టి వెనుకపడింది కొత్తపుంతలు త్రొక్కింది కాబట్టి ఆంధ్రప్రభ పాఠకలోకంలోకి దూసుకపోయింది ఆంధ్రప్రభ నార్ల ఆధ్వర్యంలో కొత్త కొత్త పోకడలు పోయింది గాని, విలువలకు స్వస్తి పలకలేదు.

ఇప్పుడు దినపత్రికల సంఖ్య పెరిగిపోయింది; పత్రికల సంఖ్యేకాదు, ఒకే పత్రిక రాష్ట్రం నలుమూలలనుండి ఒకే సారి ప్రకటితమవుతున్నాయి అంతేకాదు జిల్లా ఎడిషన్లుకూడా కొత్తగా ప్రారంభమయ్యాయి. పోటీ పెరిగిపోయింది; పాఠకుల నాకర్షించడానికి పడరానిపాట్లు పడుతున్నారు; కోట్లకొలది ధనం వెదజల్లుతున్నారు. పత్రికల సంఖ్య పెరగడం, జిల్లా ఎడిషన్లు రావడంతో వార్తలకు కరువైపోయింది; పిల్లి పురుడువంటి చిన్న వార్తలు ఇస్తున్నా పేజీలు నిండడం లేదు. ఈ పరిణామం పేరుకు, ప్రచారానికి మోహంవాచి పోయి వుండిన జనానికి, ముఖ్యంగా రాజకీయోపజీవులకు ప్రయోజనకరము, ఆనందదాయకమే అయినా, దినపత్రికల దిగజారుడు మాత్రం జుగుప్సాకరంగా తయారైంది.

మొన్న ఒక తెలుగు దినపత్రికలో తెలుగుదేశం శీర్షిక క్రింద ఒక వార్త— "గోపాలరెడ్డి వర్ధంతి"—అని. ఒక సామాన్య పాఠకుడు ఆ హెడ్డింగు చూసి కలవరపడ్డాడు. దాని క్రింద వార్త చదివి అసహ్యత పుట్టింది. దివంగత నీలం సంజీవరెడ్డి గారిని తర్వాత ఆప్యాయంగా, అభిమానంగా పిలిపించుకునే గోపాలరెడ్డి వర్ధంతి వార్తకు అంత పెద్ద హెడ్డింగు ఇవ్వడమేంటి అని సందేహం. నెల్లూరు జిల్లాలో గోపాలురు, శ్రీనివాసులు, రామచంద్రులు, కృష్ణయ్యలు, జనార్దనయ్యలు, సుబ్బరామయ్యలు, సంజీవయ్యలు, సుందరరామయ్యలు, రమణయ్యలు, వెంకయ్యలు, కోటయ్యలు, పెంచలయ్యలు ఎన్ని వేలమందిలేరు? ఇటువంటి పేర్లుగలవారెందరు రాజకీయాలలోను, ఇతర త్రాను లేరు? జిల్లా వ్యాప్తంగానో, రాష్ట్రవ్యాప్తంగానో ఖ్యాతిగాంచినవాడు ఈ నామధేయంగలవాడు ఎందరులేరు? ఇంటి పేరు గింటిపేరు లేకుండా వర్ధంతి వంటి వార్తా శీర్షికలో ఉత్త పేరువేసే పాఠకుడు ఎట్లాపొరపాటుపడకుండావుంటాడు? అనామకులు కాకపోయినా అప్రధానులైన వ్యక్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి వార్తలు ప్రకటించడంవల్ల అయినవాళ్లు, వారికి సంబంధించినవారు సంతోషపడవచ్చుగాని తద్వారా తమ స్థాయిని ప్రతిష్ఠను దిగజార్చుకుంటున్నామనే వాస్తవాన్ని పోటాపోటీల్లో వుచితానుచితాలను విస్మరిస్తున్న తెలుగు దినపత్రికలు గుర్తించలేకున్నాయి!

'గోపాలరెడ్డిగారి వర్ధంతి' అనే శీర్షికను ప్రస్తావించానే ఆ గోపాలరెడ్డి ఎవరోగాదు, గతసంవత్సరం హైదరాబాదులో హఠాత్తుగా అకాలంగామరణించిన కోట—నల్లపరెడ్డి గోపాలరెడ్డిగారు. శ్రీనివాసులురెడ్డి నిరాహారదీక్షను విరమింపజేయడానికి హైదరాబాదుకు పోయి వుండి 1989 జనవరి 80 తేదిరాత్రి నిద్రలో శ్రీనివాసులురెడ్డి ఇంటిలోనే శ్రీ గోపాలరెడ్డి శాశ్వతంగా కన్నుమూశాడు. ఆయన వర్ధంతి మొన్న 20 తేది కోటలో జరిగింది. గోపాలరెడ్డి కోట పల్లెల్లో సుపరిచితుడే, సోదరుల అధి

—తరువాయి 10 వ పేజీలో

జమీన్ రైతు

ఋణాల మాఫీ

పదివేలం రూపాయలవరకువున్న రైతుల ఋణాలను రద్దు చేయగలమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది; ప్రధాని వి. పి. సింగ్ ఆ మాట పునరుద్ఘాటిస్తూనే వున్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈపాటికి రైతుల ఋణాలు రద్దుచేసినట్లు ప్రకటించాయి. పార్లమెంటు ఎన్నికలకు ముందే అప్పటి ముఖ్యమంత్రి దేవీలాల్ హర్యానాలో రద్దుచేశారు. దీనివల్ల దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ రద్దుచేయాలనే నినాదం ప్రతిధ్వనించిపోతున్నది.

పదివేలలోపు వున్న అప్పులను రద్దుచేస్తే పద్నాలుగువందల కోట్ల రూపాయలు ప్రభుత్వం నష్టపడవలసివస్తుందని కేంద్రం లెక్కలు కూడా చెప్పింది. అప్పుల రద్దు అనేది ఏ ప్రభుత్వమైనా స్వతంత్రంగా తనకుతానుగా ఒక వుత్తరువుతో చేయగలిగినపనికాదు. బ్యాంకులకు సంబంధించిన వ్యవహారాలలో రిజర్వు బ్యాంకు సమ్మతి కావాలి. రద్దుచేసే మొత్తాన్ని తాము భరించడానికి ప్రభుత్వాలు సిద్ధమైనా దానికి రిజర్వు బ్యాంక్ ఆమోదం వుండాలి. ఇప్పుడు కేంద్రం రద్దు వాగ్దానపుసమస్య ప్రభుత్వము — రిజర్వు బ్యాంకి మధ్య చర్చలలో నలుగుతున్నది.

ఆర్థికమంత్రి మధు దండావతె మాటలననుసరించి అందరూ వూహిస్తున్నట్లు పదివేల రూపాయల లోపువున్న ఋణాలన్నీ ఒక్కుమ్మడిగా రద్దయ్యేసూచనలు కనుపించడంలేదు. ఎవరి అప్పులు త్రోసివేయాలి? ఎటువంటివి త్రోసివేయాలి? ఎంతవరకు త్రోసివేయాలి?... ఈవిధమైన ఆలోచనలు జరుగుతున్నట్లుంది. ఈ ఆలోచనలు, చర్చల పర్యవసానంగా ఎటువంటి నిర్ణయం బయల్పడబోతుందో చెప్పలేము గాని, రైతాంగానికి కొందరికైనా, కొంతవరకైనా సహాయం జరిగితీరుతుంది. రైతులనేవారికెవరికైనా ఏమాత్రం సహాయం జరిగినా సంతోషపడనివారుండరు.

బడాబడా పారిశ్రామికవేత్తలు, వాణిజ్యసంస్థలు బ్యాంకులకు బకాయిపడిన వందల వేలకోట్ల మొండిబాకీలను చూచినపుడు, పదివేల లోపు రైతు అప్పులను త్రోసివేయగా ఏర్పడే పద్నాలుగువేల కోట్ల రూపాయల మొత్తం లెక్కలోనిదేకాదు. పైగా పారిశ్రామికవేత్తల ఋణాలలో అధికభాగం చెల్లించగలిగి చెల్లించకుండా ఎగవేతకు వుపాయాలు, మార్గాలు అన్వేషింపబడేవి. రైతుల అప్పులు చెల్లించలేక చెల్లించనివి. ఈ రెండురకాల అప్పుల మధ్యవున్న తేడా ఇది! పదివేలరూపాయలకు మించని ఋణాలను మాఫీచేయడం నిజంగా కష్టనష్టాలలో కూరుకొనిపోయివున్న రైతుకు మహోపకారం గావించడమే; సందేహంలేదు. వాయిదాలివ్వడం, రీషెడ్యూలింగు, బకాయివున్నా పరపతిసౌకర్యం కల్గించడం — ఇవి రైతును ఋణదిగ్బంధంలో శాశ్వతంగా వుంచడమే అవుతుంది. ఈ వెసలుబాట్ల కంటె రద్దుచేయడమే నిజమైనవుపకారం. కాని ఒకసారి మాఫీచేస్తారు; ఆ మొత్తాలను ప్రభుత్వం బ్యాంకులకుచెల్లిస్తుంది; ఆ తర్వాత మరలా రైతులకు ఋణసౌకర్యం కల్గించవలసిన అవసరంలేదా? కొత్తగా ఋణాలు ఇస్తారనే అనుకుందాం; ఒకసారి మాఫీకి అలవాటుపడినరైతు కొత్త అప్పునుమాత్రం ఎందుకు తిరిగిచెల్లిస్తాడు? మాఫీకోసం మోరయెత్తి నిరీక్షించడా? ఈవిధంగా మాఫీచేసే ఋణాల రూపంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా ఎన్నివేలకోట్ల రూపాయలు భరించగలవు? ఇది ఎంతకాలం కొనసాగుతుంది? ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలాతీసివున్న ఈ పరిస్థితులలో ఋణాల మాఫీ విధానమనేది అసాధ్యము, మోయలేనిభారము అవుతుంది. పైగా దీనివల్ల అభివృద్ధికార్యక్రమాలు కుంటుపడడం, బడ్జెటు లోటులు ఎక్కువకావడం, ద్రవ్యోల్బణం మితిమీరడం, ధరలు ఆకాశాన్నితాకడం వంటి దుష్ఫలితాలు ఎన్నో వున్నాయి.

ఋణాల మాఫీ అనేది తాండవపాటుతో, రాజకీయ లబ్ధికోసం ఆలోచించదగిన సమస్యగాదు. సాధకబాధకాలు పూర్తిగా లోతుగా ఆలోచించి ముందడుగు వేయవలసిన సమస్య. మాఫీకంటే, వడ్డీ త్రోసివేసి చెల్లింపు సులభతరం గావించడం మంచిదికాదా? అది రైతుకు సహాయకారికాదా? ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం కల్గించిన ఈ సౌకర్యం సత్ఫలితాలనిచ్చింది. ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ విధానాన్నే ఎందుకు అనుసరించకూడదు?

జమీన్ రైతు

26-1-1940

16 పేజీలు అణా

మునిసిపల్ పరిపాలనా నివేదికలో అబద్ధము

నెల్లూరు మునిసిపల్ వాటర్‌వర్క్సు దగ్గర పెన్నానదిలో ప్రజలు అహర్నిశలు పోయి అశుచి గావించకుండా వుంచుటకై కాపలివాడు వున్నారని 1938-39 పరిపాలనా నివేదికలో తెలుపబడింది. ఆ కావలివాని పేరేమి? వాని జీతమెంత? ఎన్నిగంటలు కావలా జరుగుతున్నదని అక్కడి వెంకయ్య గారు జాబువ్రాయగా 4-12-1939 తేది గల జవాబులో అసలు కావలివాడే లేడని ప్రస్తుత కమీషనరు తెలిపినారు. యీ విధంగా పరిపాలనా నివేదికలో అబద్ధపు స్టేట్‌మెంట్ ప్రకటింపబడుటకు కారణమేమి?

తుగ్లాక్ ప్రభుత్వం

నెల్లూరు డి ఇ ఓ గారు తనస్వంత ఆఫీసును రాత్రి 9 గంటదాకా పెట్టుకోవడమే కాదట; తన ఇన్స్‌పెక్టర్లు కూడా రాత్రి 8 గంటలవరకు జరిపి, 8 గంటలప్పుడు పిల్లకాయలందేత వ్రాయింగు వ్రాయిండినారట. వీరివిషయాలు వింటుంటే తుగ్లాకు జ్ఞాపకం వస్తున్నారంటే తప్పేమిటనకంటా!

బ్యాంకి ప్రెసిడెంటు

దేశం లక్ష్మయ్యగారితో ఆ వరేలక్ బ్యాంకి ప్రెసిడెంటుగా ఎన్నుకో బడ్డారు. అన్నీ నాకే కావాలని కోరకుండుకోకుండా ఇప్పుడైన పదవిని వదులుకోవైనా లక్ష్మయ్య ప్రెసిడెంట్ షిప్పును ఒదులుకొని వంగల్లు కోదండరామరెడ్డిగారి సమయానుకూల ప్రియత్న ప్రశంసనీయము.

రామమూర్తిగారి నిర్యాణము

(సంపాదకీయం)

ఈనెల 22 తేది ఆంధ్రులకు దుర్దృష్ట దినము. మరొక ఆంధ్రజ్యోతి ఆరిపోయింది. ఆంధ్రత్వము మూర్తీభవించి వ్యవహారిక భాషావ్యాప్తికయి సేవచేస్తుండిన మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ రావుసాహెబ్ గిడుగు రామమూర్తిపంతులు మద్రాసున దివంగతులైరని వినుటకు దుఃఖించని ఆంధ్రుండుండడు. వీరి అస్తమయం ఆంధ్ర సారస్వతానికి గొప్పదెబ్బ

50 ఏళ్ల క్రితం ఈ వారం

రోడ్లలో పశువులను తీసుకొని పోవుట గురించి నెల్లూరు జిల్లా మేజిస్ట్రేట్‌వారి ప్రకటన

"మద్రాసు ట్రాఫిక్ రూల్సులోని 15వ రూలు ప్రకారము, పల్లికు రస్తాంమీద పశువులను తోలుకొనిపోవు నప్పుడు, నడచు రస్తా ఎడమవైపుగా రోడ్డుకొనలో పశువులను మందగా లేక వరుసల వరుస పోవునట్లు తోలుదురు. నడచు రస్తామీద ఇతర ప్రయాణపు బండ్లకుగాని, మనుష్యులకుగాని అటంకము లేక తోలుకొని పోవుచుండవలెను."

— ఆర్. ఎం. సుందరము
జిల్లా మేజిస్ట్రేట్

బుచ్చి పంచాయతి బోర్డు ఓటర్లకు విజ్ఞప్తి

ఈ పంచాయతి బోర్డు అనేక సంవత్సరాలుగా ధనాభ్యుదయంలో వుండుట వలన తీవ నిర్కికి పడుచుండిన కారణం అందరు ఎరిగినవే! ఈ సంవత్సరం ఎన్నికలు ఫిబ్రవరి నెలలో జరుగునని తెలియుచున్నది. కాబట్టి ఓటర్లకేల్లాని అందరికీ అందరికీలోనుండు యువకులను ఎన్నుకొనవలెనని కోరుచున్నాను.

— ఒక ఓటరు

కావలి గలాటా

కావలి హయ్యరు ఎలిమెంటరీ పాఠశాలోపాధ్యాయులకు తే 19 దిన హెడ్మాస్టరుకు యుద్ధం జరిగిందట. 250 మంది శిష్యుల ఎదుట; అసిస్టాంటు హనుమంతరావు ఆడ్డుపడకుండే ఆసుపత్రిదాకా ఎక్కేవేంట కరిరాలు. ప్రెసిడెంటుగారు వీరిని విచారించి యథోచితం వద్దించడం అవసరంగా వున్నది.

వైశ్యయువకులు పూనుకుంటే స్టోన్‌హవుస్‌పేటలో డిగ్రీ కాలేజి ఎంతపని?

రెండువారాలక్రితం స్టోన్‌హవుస్‌పేట ప్రాంతానికి ఒక డిగ్రీకాలేజి కావాలని శ్రీమతి కోట లక్ష్మీకుమారి వెలిబుచ్చిన కోర్కె ఎంతో సమంజసమైనదేకాదు, అత్యవసరమైందనికూడా నా అభిప్రాయం. మీరు వెలిబుచ్చినట్లు నెల్లూరు టవునుకు ఒకటికాదు, మరోరెండు డిగ్రీకాలేజీలైనా అవసరం.

రైల్వేట్రాకు తూర్పుగా చాల జనాభా వుంది. జాకీర్‌హుసేన్ నగర్, వనంతోటలు, నవాబుపేట, స్టోన్‌హవుస్‌పేట, బాలాజీనగర్, వగైరా ప్రాంతాలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు ఇప్పుడు టవునుకు రావలసివస్తున్నది. వ్యయప్రయాసలకోర్చి వస్తామన్నా సీట్లు దొరకడం దుర్లభంగావుంది. అందువల్ల స్టోన్‌హవుస్‌పేటలో ఒక డిగ్రీకాలేజి ఈ సంవత్సరమే ప్రారంభం కావడం అత్యవసరం. స్టోన్‌హవుస్‌పేటలో కాలేజి నెలకొల్పితే, అది పైన పేర్కొన్న టవున్ ప్రాంతాలకే కాకుండా మైపాడు, కోడూరు రోడ్లలో వున్న అనేక ఇతర గ్రామాలకుకూడా వుపయోగపడుతుంది.

కాలేజియేమోకావాలి. కానిఎట్లావస్తుంది? ఆ బాధ్యతను ఎవరు స్వీకరిస్తారు? కాలేజి అంటే ప్రభుత్వానికి చెల్లి ధరావతు పెద్దమొత్తంలో వదులు కావాలి; ధనవంతులు ఇతర వనరులుకావాలి. కాలేజి ప్రైవేటు యాజమాన్యంలో ప్రారంభంకావడం అంటే, ప్రభుత్వ అధ్వర్యాన నడవడమేవుత్తమం. ప్రభుత్వ కాలేజిగా నెలకొనాలంటే రాజకీయ పలుకుబడికావాలి. వీటికి సంబంధించి వైశ్యప్రముఖులు తలచుకుంటే అది పెద్ద సమస్యకాదు. శాశ్వతమైన మంచి పనికి వైశ్యుల సహకారం ఎప్పుడూ వుంటుంది. ఈ విషయంలోను వారు ముందుకు రాగలరని నా విశ్వాసం. నెల్లూరులో హార్డ్ శ్రీరాములు పేరుతో వైద్యకళాశాల స్థాపించేట్లుంటే తాము కోటి రూపాయలు సేకరించి ఇవ్వగలమని వైశ్యయువకులు ప్రకటించారు. ధనవసతికి సంబంధించి స్టోన్‌హవుస్‌పేట, నవాబుపేటలలోనే వైశ్యుల సత్రాలే ఎన్నోవున్నాయి. తాత్కాలికంగా వాటిని వుపయోగించుకోవచ్చు. ప్రభుత్వం నుంచి అనుమతి సంపాదించడానికి జె. కె. రెడ్డి తదితర శాసనసభ్యులున్నారు; ఇద్దరు మంత్రులున్నారు. వీరు పట్టుదలవహిస్తే అనుమతి అసాధ్యమేమీకాదు. ఆసలు మునిసిపల్ చైర్మన్ శ్రీ రమేష్ రెడ్డికి పిలుంటే మునిసిపాలిటీతరఫుకే స్టోన్‌హవుస్‌పేటలో కాలేజి నెలకొల్పాలనే ఆకాంక్ష వున్నట్లుతెలిసింది. అదిజరుకున్నా నిధులు సేకరించి కాలేజిస్థాపనకు కృషిచేయాలని ఆయన వుత్సాహపడుతున్నారట. దీనివల్ల కాలేజికి మునిసిపాలిటీ నుంచి అందదగిన సహాయసహకారాలుకూడా లభించగలవు.

కనుక ఆమకొని స్టోన్‌హవుస్‌పేటలోని పెద్దలు ఆ కృషిని ప్రారంభించవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను. టవునులో అరవ కాలేజికికూడా కృషి ప్రారంభం కావాలని నాకోర్కె. అదేమి దురదృష్టమో కమిటీవారికి ఆసక్తి వున్నట్లులేదుగాని మరో మహిళా కళాశాలకు శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వెతుకోకుండా అన్ని వసతులు తయారుగా వున్నాయిగదా!

నెల్లూరు — ఒక విద్యాభిమాని.

సహించడం సంయమనమా?

కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శ్రీ వి వి సుబ్బారెడ్డి తన జనరాజీ లేఖలో (18 జనవరి) మంత్రులు శ్రీ జనార్దనరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే శ్రీ యానాది

— తరువాయి 8 వ పేజీలో

ఎందుకు జరిగిందో తెలియని మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

[illegible] నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ [illegible] సమావేశం [illegible] 60 వేల రూపాయల [illegible] శ్రీ [illegible] రెడ్డి, [illegible] శ్రీ [illegible] రమేష్‌రెడ్డి [illegible]

రిక్విజిషన్ ఇచ్చిన కౌన్సిలర్లకు చిన్నతనం- అధికారులకు యాతన

[illegible] ఉదయం సరిగ్గా 10.30 కి సమావేశం మొదలైంది. [illegible]

—కొరవ 10 పేజీలో

పద్యానికి ప్రాణంపోసి రామాయణ గాథను కళ్ళ ముందు నిలిపిన కమనీయ కావ్యం 'రమణీయ రామాయణం'

"[illegible]" [illegible] శ్రీ దుగ్గిరెడ్డి వెంకటరమణయ్య [illegible] 1971, 1978, 1976 లో [illegible] 3086 గద్య పద్యాలతో [illegible] రమణీయ రామాయణ [illegible] దాదాపు 400 పద్యాల్ని [illegible]

గ్రంథ సమీక్ష

రచయిత
శ్రీ దుగ్గిపాటి వెంకట రమణయ్య
సమీక్షకుడు
పచ్చిపులుసు వెంకటేశ్వర్లు
-:ప్రతులకు:-
దుగ్గిరెడ్డి వెంకటరమణయ్య-వెంకట రామాపురం, నెల్లూరు 524001.
మూల్యం : 20-00 రు

—కొరవ 11 వ పేజీలో

సణుగుడు

★ దినపత్రికా విలేఖరుల ఘోరణులు

★ దరిద్రం కొట్టుకొంటున్న మునిసిపలాఫీసు ప్రాంగణం

"వేర్ జర్నలిజం ఎండ్స్ [illegible] బిగిన్స్" అని వ్యాఖ్యానించింది. ఇండియా టుడే అగ్రపత్రిక [illegible] తెలుగు దినపత్రికా ప్రపంచంలో [illegible] ఈ నాడు వల్ల పత్రికేయ ప్రమాణాలు పతనమైపోయాయని ఆ పత్రిక [illegible] ఈనాడు పూర్వం వార్తకు [illegible] వుండేవి వార్తకు, వ్యాఖ్యకు మధ్య [illegible] సంపాదకీయ కాలంలోతప్ప ఏ దినపత్రికలోనూ వ్యాఖ్యలుండేవి కావు. [illegible]

[illegible] అనుకూలం కావాలి. [illegible] పిల్చినట్లు [illegible] ఈ క్రమంలో [illegible] జరిగినా [illegible] మంత్రుల [illegible] ఇప్పుడా పరిస్థితిలేదు. ఇతర [illegible] సంగతి నాకంతగా తెలియదు కాని, జిల్లాలో

డోలేంద్ర

[illegible] 88వ మునిసిపల్ వార్డు [illegible]

—కొరవ 11వ పేజీలో

రోగాలను వ్యాప్తిచేస్తున్న వాతావరణ కాలుష్యం

[illegible] సంస్థ, మొన్న 21 వ తేది పర్యావరణ పరిరక్షణ దినం [illegible] వి ఆర్ [illegible] శ్రీ కె వి జయకుమార్ అధ్యక్షత [illegible]

సింహపురి

[illegible]

—కొరవ 10 వ పేజీలో

"కనిగిరి రిజర్వాయరులో జూలైలో నీరు నిల్వవుంచాలి!"

కనిగిరి రిజర్వాయరులో ప్రతి సంవత్సరం జూలై, ఆగస్టు మాసాలలో కనీసం ఒక టి.ఎం.సి. నీరైనా నిల్వవుంచేట్లు చూడవలసినదని జిల్లా రైతు సంఘం ముందలి అధ్యక్షుడు శ్రీ మేనకూరు రాధాకృష్ణారెడ్డి మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికి 25 తేదీ ఒక వినతి సమర్పించారు.

ఆ మాసాలలో రిజర్వాయరులో నీరు లేకుండుటవల్ల వేలాది ఫిల్టర్ పాయింట్లలో నీరు రాకుండాపోతున్నవని; జిల్లాలో ఇతర చోట్ల భూగర్భ నీటి మట్టం తగ్గిపోకుండా పరిరక్షించడానికోసం పుంటచెరువులను నిర్మిస్తున్నట్లే, కనిగిరి రిజర్వాయరులో నీటిని నిల్వ చేయాలని శ్రీ రాధాకృష్ణారెడ్డి కోర్కె. రిజర్వాయరు క్రింద ఐదు వేల ఎకరాల విస్తీర్ణంలో వున్న చెరువులకు నీరు అవసరం కాబట్టి రిజర్వాయరులో నీటి నిల్వ ముఖ్యమని రెండవ కోర్కె. రిజర్వాయరు మధ్యలో వున్న ఇరుకొండ తిప్పమీద వేంకొండి అపురూపమైన పక్షి సంతతి వుంటుంది కాబట్టి, దానిని కాపాడడానికి రిజర్వాయరులో వేసవిలో నీరు వుంచడం అవసరమని మూడవ కోర్కె. రిజర్వాయరులో వున్న అపారమైన మత్స్యసంపదను రక్షించుకోడానికి నీటి నిల్వ అవసరమనేది నాల్గవ కోర్కె.

రిజర్వాయరులో వున్న నీటి నిల్వను తప్పనిసరిగా అమ్మాలనుకోవటం స్వప్రయోజనాలకు వున్న నీటిని కొంత ఆయకట్టుకు వదలడం అధికార్లకు అలవాటుగా అయిపోయిందని, ఆ పద్ధతి అరికట్టి సదరన్ ఛానల్ క్రింద రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని శ్రీ రాధాకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

రిజర్వాయరు కట్టక్రింద శిస్తువేసిన రైతులకు క్రిందకు బొట్టునీరు వదలడం ఇష్టంవుండదు; రిజర్వాయరు నీటినంతా పైవారే వాడేస్తున్నారని క్రిందివారి ఆరోపణ! ఏమైనా రిజర్వాయరు పుట్టినప్పటి నుంచీ ఈసమస్య వుంటూవుంది ఏదైనా రిజర్వాయరు నీటిని అమ్ముకోకుండా చూడడం, రాధాకృష్ణారెడ్డి సూచించినట్లు భూగర్భపు వూటకోసం వేసవికాలంలో రిజర్వాయరు ఎండిపోకుండా కొద్దిగా అయినా నీరు నిల్వవుంచడం అవసరం.

అర్ధశతాబ్దంనాటి కల నిజమవుతున్న వేళ..

పదిహేను సంవత్సరాల నాటి తెలుగు మంత్రి శ్రీ జానారెడ్డిగారిచే శంకుస్థాపన జరిగిన కావలి పట్టణంలో ఉదయగిరి గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణపుపని జనవరిలో ప్రారంభమైంది. కావలి పౌరుల అర్ధశతాబ్దంగా కంటుండిన కలలు నిజమైనటువంటి రోజు. భవన కాంట్రాక్టరు, కంట్రాక్టరు దీనిని ఒక ప్రజాసేవా కార్యక్రమంగా పరిగణించి ఎంత త్వరితంగా పూర్తి చేయగలిగితే కావలి పౌరులు వారికి అంతగా ఋణపడి వుంటారు.

ఈ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంవల్ల కావలివన్-కావలి టూటౌన్‌ల సన్నిహితం కావడమేగాక, ఆ మార్గంలో రాకపోకలు యధేచ్ఛగా సాగడానికి అవకాశం ఏర్పడుతుంది.

నెల్లూరు తాలూకాలో తొలిపంటకే నీటికొరత

ముత్తుకూరు మండలంలోని పంటకాల్వలు జనవరి 10 తేదికే ఎండిపోయాయని; పిడతపోలూరు, నేలటూరు మిట్టదేవి, కృష్ణాపట్నం భూముల్లో పెసర చల్లుకోడానికి కూడా పదును లేకుండాపోయిందని; పంటపాళెం చెరువు క్రింద పూర్తిగా బి. ఆర్. 20 సాగై వున్నదని, ఈపైరుకు మార్చివరకు నీరుకావాలని; ఈ నీటికొరత పరిస్థితిని గూర్చి ఇర్రిగేషన్ అధికార్లను అడిగితే కలెక్టరును కలుసుకోమంటున్నారని; కోవూరు తాలూకాలో రెండవకారు ఎక్కువగా యిచ్చినందువల్ల నెల్లూరు తాలూకాలోని పై గ్రామాలలో నీటికొరత ఏర్పడి పైర్లు ఎండిపోయేట్లున్నాయని, వాటిని కాపాడాలని పంటపాళెం రైతు శ్రీ బి. వెంకురెడ్డి వ్రాస్తున్నారు.

ఎవరీ గుమాస్తా

ఎం. ఎ., బి. ఇడి. (బి. ఎల్.) చదివి బ్రతకలేక బడిపంతులున్నట్లుగా ఓ టి లి

—తరువాత 7వ పేజీలో

ప్రభుత్వ సైన్స్ సెంటర్ సి పి ఎం జేబు సంస్థగా మారడానికి కారకులెవరు?

జిల్లాలో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించడానికి, ప్రజలలో సైన్సుపట్ల చైతన్యం పెంచడానికి ప్రభుత్వం ప్రారంభించతలపెట్టిన 'సైన్స్ సెంటర్' మార్క్సిస్టుల వశంలో పడిపోయింది. సైన్సుతో ఏ సంబంధమూ లేని పార్టీ కార్యకర్తల పెత్తనం క్రిందకు వెళ్ళిపోతున్నది.

ప్రజలలో సైన్సు స్పృహ కల్గించడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిజిల్లాలో సైన్స్ సెంటర్‌లను నెలకొల్పడానికి నిశ్చయించింది. నెల్లూరుకూ ఒక కేంద్రం మంజూరు చేశారు. సైన్సు కార్యకలాపాలలో, ఎగ్జిబిషన్లలో విరివిగా పాల్గొనేవారిని ఎంపిక చేసి, ఈ సెంటర్‌ల నిర్వహణ బాధ్యత వారికి అప్పగించాలని; బడిపిల్లలలో సైన్సు తృష్ణ పెంచే కార్యక్రమాలు చేపట్టాలనేవి ఈ సెంటర్ లక్ష్యాలు. ఇతరజిల్లాలలో ఈ సెంటరుల నిర్వాహకుల ఎంపికకు సైన్సుపట్ల ఆసక్తికల్గిన వారినందరినీ పిలిపించి, ఇంటర్వ్యూలు జరిపి, ఎన్నిక చేశారట. కానీ నెల్లూరులో అటువంటివేవీ జరగలేదు. 'జన విజ్ఞానవేదిక' అనబడే తమ అనుబంధసంస్థ ద్వారా టౌనులో అప్పుడప్పుడు తమకను కూలమైనవారితో సభలు నిర్వహించే మార్క్సిస్టునాయకులు దీని పెత్తనాన్ని కైవసం చేసుకున్నట్లున్నారు. పేరు, ఊరు లేకుండా నిర్వహణకమిటీ అనే పేరుతో ప్రారంభోత్సవ కరపత్రం ప్రచురించారు.

నెల్లూరులో సైన్సును ఒక ఉద్యమంగా నడపడానికి దశాబ్దాల తరబడి ఒంటరి పోరాటం జరుపుతున్న వి. ఆర్. కళాశాల అధ్యాపకుడు శ్రీ సి. వి. రావు, పదులసంఖ్యలో వున్న సైన్సు పిహెచ్‌డి పట్టభద్రులు, లెక్చరర్లు; ఇంజనీరింగ్ కాలేజీ పి.జి. సెంటరులలోవున్న ప్రొఫెసర్ ర్యాంకు సైన్సు నిష్ణాతులెవరికీ ఈ సెంటర్‌తో సంబంధం సంగతి అటుంచి కనీసం అదనేది ఒకటుందనికూడా తెలిసినట్లులేదు. సైన్సుపట్ల ఆసక్తికల్గిన

సైన్సు ప్రియుల ఆవేదన

వారిలెవరికీ సంబంధంలేకుండా ఒక రాజకీయపార్టీ అనుబంధసంస్థ అయిన జన విజ్ఞాన వేదికకు ఈ సెంటర్ నిర్వహణ ఎవరు అప్పచెప్పారు? సెంటర్ నిర్వహణ కమిటీ నియామకంలో ఇతరజిల్లాలనుసరించిన సూత్రాలను నెల్లూరులో ఎందుకు పట్టించుకోలేదు?

'జన విజ్ఞాన వేదిక'కు కస్తూరిబా కళాక్షేత్రంలో ప్రత్యేకవసతి ఉచితంగా కల్పించడంకూడా విమర్శలకు దారితీస్తున్నది! ఎంతకాదని వాదించినా ఇది మార్క్సిస్టు అనుబంధసంస్థ అన్నది నిజం. సైన్సు వ్యాప్తి ఉద్యమంలో కష్టాగాపోవ్వ పనిచేస్తున్న సైన్సు అధ్యాపకులెవరికీ

—తరువాత 7వ పేజీలో

•• సంస్మరణ

మా అభివృద్ధికి మూలకారకులు

గంగపట్నం వెంకటసుబ్బారెడ్డిగారు

గూడూరు

పరమపదించి 30-1-1990 తేదికి సంవత్సరం

పూర్తవుతుంది.

ప్రధమ వర్ధంతి

సందర్భంలో వారి ఆత్మకు చిరశాంతిని

కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కుమారులు — కోడళ్ళు

గంగపట్నం దశరధరామిరెడ్డి-గూడూరు
గంగపట్నం రాధాకృష్ణారెడ్డి, దేవకి-బెంగుళూరు

కుమార్తెలు — అల్లుళ్ళు

కోడూరు ప్రమీలమ్మ, గోపాలరెడ్డి-తాటాకులదిన్నె
పెళ్లేటి పద్మావతి, రాజారామిరెడ్డి-గూడూరు
వేమూరు శేషమ్మ-దినకరరెడ్డి-మద్రాసు
మరియు మనుమలు, మనుమరాండ్రు.

జననం: 19-11-1908 మరణం 30-1-1989

నెల్లూరు రచ్చబల్ల
విమర్శకుడు

శంకరాచార్యులు

కంచి కామకోటి పీఠాధిపతి, జగద్గురువు శ్రీ జయేంద్ర సరస్వతి స్వాములవారు 24 తేది సాయంత్రం నెల్లూరు వచ్చినారు. సుబేదారుపేటలోని డాక్టర్ సర్వేపల్లి వెంకట సుబ్బయ్యగారి ఇంట్లో బస. స్వామివారిని జనతా పార్టీ జిల్లా నిర్వాహకుడు శ్రీ కొండా బలరామిరెడ్డి, ఇతరులు స్వాగతించారు. అయ్యప్పస్వామి దేవాలయం, రాజరాజేశ్వరి దేవాలయం సందర్శించిన తర్వాత కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో సభ. శ్రీ ఆనం వెంకటరెడ్డి, శ్రీ పెన్నబూడు రామచంద్రారెడ్డి మాట్లాడారు.

మరురోజు ఉదయం వేణుగోపాలస్వామి దేవాలయ సందర్శనం; వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి, మాజీ మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ ఆనం వివేకానంద రెడ్డి, దేవాలయ ట్రస్టుబోర్డు అధ్యక్షుడు శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి స్వామివారిని స్వాగతించారు. సాయంత్రం స్వామివారు నెల్లూరునుంచి బయల్దేరివెళ్లారు.

గోపాలరెడ్డిగారి దేశ విదేశ యాత్రలు

నవంబరులో మద్రాసులో రాజాలక్ష్మి అవార్డు అందుకున్న డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు దానికి అనుబంధంగా న్యూజెర్సీ (అమెరికా)లోని తెలుగు కళా సమితి ఆహ్వానం మేరకు ఫిబ్రవరి మొదటివారంలో అమెరికా పర్యటనకు బయలుదేరబోతున్నారు. ఈ పర్యటన పదిహేను రోజుల పాటు వుంటుంది. బయలుదేరే తారీఖు ఇంకా ఖచ్చితంగా నిర్ణయం కాలేదు.

గోపాలరెడ్డిగారు కేంద్రమంత్రిగా వున్నప్పుడు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారితో ఆఫ్ఘనిస్తాన్ వంటి ఒకటి రెండు ముస్లిం దేశాలకు పోవడం తప్ప, సుదీర్ఘమైన తన రాజకీయ జీవితంలో ఆయన విదేశయాత్ర ఎరుగరు.

మనదేశంలో గోపాలరెడ్డిగారు చూడని రాష్ట్రాలు ఐదు మిగిలివున్నాయట. అమెరికా పోయేలోగా ఆ ఐదు రాష్ట్రాల సందర్శనాన్ని పూర్తి చేయాలని ఆయన సంకల్పం. గతవారంలో ఆయన నేలపట్టులోని సుప్రసిద్ధ విహంగ విహార కేంద్రం, శ్రీహరికోట షార్ ప్రాజెక్టులను చూచి వచ్చారు.

వేయిమాసాల వయస్సులో గోపాలరెడ్డిగారిలో పర్యటనలయెడ ఉత్సాహం పరవళ్లు త్రొక్కుతున్నది. నెలలో ఆయన కనీసం ఇరవైరోజులైనా పర్యటనలలో వుంటున్నారు. ఆయన [illegible] క్రీడుకూడా!

అమెరికాకు...

విద్యానగర్ కాలేజి నుండి ఇంజనీరింగులో పట్టభద్రుడైన పి. కృష్ణ ప్రశాంత్ కంప్యూటర్ ఇంజనీరింగులో పట్టభద్ర విద్యకై అమెరికాలోని ఇల్లినాయిస్‌కు 24 తేది బయలుదేరివెళ్లాడు.

కృష్ణప్రశాంత్ 'జమీన్‌రైతు' లో వుప సంపాదకుడుగా పనిచేసిన శ్రీ పి. గోపాలకృష్ణ (గోపి) కుమారుడు. చిరంజీవి కృష్ణప్రశాంత్‌కు మా శుభాకాంక్షలు.

జనార్ధనరెడ్డి

వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ఒంగోలులో రాజీవ్‌గాంధీ కార్యక్రమం చూసుకొని 24 తేది సాయంత్రం నెల్లూరు వచ్చారు; 25 తేది మధ్యాహ్నం సూళ్లూరుపేట మీదుగా మద్రాసు వెళ్ళారు. మళ్ళీ 6 తేది వస్తారట.

శ్రీనివాసులురెడ్డి

రోడ్లమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారుకూడా చిట్టేలోనే; 24 తేది సాయంత్రం రాక. 25 తేది సాయంత్రం పోక!

చంద్రమోహనరెడ్డి ప్రమాణస్వీకారం

నె. జి. కో ఆపరేటివ్ బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జిగా శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డిని నియమించింది ప్రభుత్వం. 23 తేది ఉదయం ఆయనకు ఉత్తర్వు అందింది; 23 తేది మధ్యాహ్నం 1-25 కి ప్రమాణ స్వీకారం చేశారు. బొట్లు మ్రోగిపోయాయి!

కొత్త పేచీలు లేకుండావుంటే రెండేళ్ల పదవీయోగం ఆయనది; నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా అని ఎవరైనా కోర్టుకు ఎక్కితే చెప్పలే.!

జి. ప్ర. ప. సమావేశం

జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం 25 తేది ఉదయం జరిగింది. కరువుపై చర్చలు జరిపారు; ఏ పని చేపట్టడానికి నిధులు లేవని శ్రీ [illegible] లేచిపోయారు.

మంత్రులు శ్రీ జనార్దనరెడ్డి, శ్రీ శ్రీనివాసులురెడ్డిలిరువురూ పాల్గొన్నారు.

మరణం

ఒట్టమూడి మండలాధ్యక్షుడు, నల్లపరెడ్డివారి నమ్మిన అనుచరుడు, సౌమ్యుడు అయిన శ్రీ గణపతి మార్కండేయ నాయుడు (68) 22 తేది దివంగతులైనారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

మార్కండేయ నాయుడుగారు గత మూడు దశాబ్దాల నుంచి కోట ప్రాంతంలో రాజకీయ వెలుగులో వుంటున్నారు. కోట సమితి అధ్యక్షుడుగా శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి 1966 లో చిట్టమూరులో నిర్వహించిన మేళా [illegible] కార్యకర్తలంతా మోసి దిగ్విజయం సాధించినవారు శ్రీ నాయుడు. [illegible] మేళాను విజయవంతంగా నిర్వహించారనే సంబరంలో శ్రీనివాసులురెడ్డిగారు మార్కండేయ నాయుడుగారి విగ్రహాన్ని చేయించారు. [illegible] ఆ విగ్రహం మరణానంతరం మొన్న బయటకు వచ్చింది.

నాయుడుగారి కుటుంబానికి మా సానుభూతి.

నీటిమట్టం

సోమశిల జలాశయము	(అడుగులు)
కలిగిరి జలాశయము	17 . 7 అ.
సర్వేపల్లి ..	9 . 9 అ.
నెల్లూరు చెరువు	16 . 1 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు (8672) పాతవి	1850.00
.. క్రొత్తవి	1600.00
.. (8674) పాతవి	2200.00
ఐ. ఆర్. 20 (పాతవి)	1800.00
మొలగొలుకు బియ్యం (70 కి)	265.00

ఇల్లు అమ్మబడును

నెల్లూరు హరనాధపురం మొదటి వీధిలోని 22 అం॥ కోటులోని 14 అం॥ కట్టుబడి కలిగిన మిద్దెఇల్లు అమ్మబడును. సంప్రదించండి:

ఎ. సుబ్రహ్మణ్యం
డోరు నం. 14-84,
హరనాధపురం, నెల్లూరు-3.

డాక్యుమెంట్లు పోయినవి

ఇటీవల నెల్లూరు నుండి కోటకు బస్‌లో వెళ్తుండగా ఒక ట్రంకు పెట్టెలో వుంచిన నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా కోట గ్రామవాస్తవ్యురాలు లేట్ పిటపాటి ఆదిశేషయ్య భార్య పి. వి. పాటి వేణమ్మ తన స్థిర చరాస్తులకు సంబంధించి వ్రాయించి ఇచ్చిన వీలునామా, నెల్లూరు తిప్పరాజువారివీధి డోర్ నంబరు 17/276, నర్సింహారావు వద్ద కొనుగోలుచేసిన ఇంటి పత్రములు, గర్దలు ఇతర కాగితములు పోయినవి. దొరికినవారు నాకు చేర్చిన తగు బహుమతి ఇవ్వబడును.

యద్దనపూడి సీతారత్నమ్మ
17/276, తిప్పరాజువారివీధి, నెల్లూరు.

అభినందనలు

నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జిగా నియమితులై పదవీబాధ్యతలు స్వీకరించిన నిజాయితీపరుడైన

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డిగారు

రైతుశ్రేయస్సుకై నిరంతరం కృషిసల్పి, రైతులపాలిట కల్పతరువు కావాలని ఆకాంక్షిస్తూ వారికి మా హృదయపూర్వక అభినందనలు.

రాపూరు చెంచుఓబులరెడ్డి
సింగిల్‌విండో ప్రెసిడెంట్,
ముత్తుకూరు, అనంతసాగరం మండలం.

పోలినేని కృష్ణయ్య
ప్రెసిడెంట్,
శ్రీరామ ముస్తాపురం, P A C.S.
పడమటి కంభంపాడు, అనంతసాగరం మండలం

ఎన్. సుబ్బారెడ్డి,
సర్పంచ్
పడమటి కంభంపాడు, అనంతసాగరంమండలం.

ఎం. వి. సుబ్బరాజు
సర్పంచ్
లింగంగుంట్ర, అనంతసాగరం మండలం,

ఎన్. పెంచలురెడ్డి
కంట్రాక్టరు,
పడమటి కంభంపాడు, అనంతసాగరం మండలం.

24 తేది నెల్లూరు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఆధ్యాత్మికోపన్యాసం [illegible] ఎడమవైపు మొదట్లో ట్రస్టుబోర్డు ఛైర్మన్ [illegible]

గుటకాయస్వాహా

(మొదటిపేజీ తరువాత)

ఇచ్చిన మునిసిపల్ స్థలానికి [illegible] గమనించాలి.

గర్ల్స్ ఆఫ్ సర్వీస్ సత్రమునిర్వహణలో వున్న సమయంలోనే [illegible]

[illegible]

సైన్సు సెంటరు

(6వ పేజీ తరువాత)

దీనితో ప్రమేయంలేదు, పార్టీ అసలే [illegible] సంస్థగా మారిపోవడం దురదృష్టకరం.

కనిగిరి రిజర్వాయరు

([illegible] పేజీ తరువాత)

[illegible]

కోవూరు గ్రామపంచాయతీ టెండరు ప్రకటన

నెల్లూరు జిల్లా కోవూరు గ్రామ పంచాయతీకి ఈ క్రింది చూపబడిన వస్తువుల సరఫరాకు సీల్డు టెండర్లు 7.2.90 తేది బుధవారము సా॥ 4 గంటల వరకు ఈ క్రింద సంతకము చేసిన వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. అదే రోజు హాజరైన టెండరుదార్ల సమక్షమున సా॥ 4 గం॥కు తెరువబడును. టెండరు వేయదలచినవారు టెండరు దినమునకు ముందు దినమున సా 5 గంటలలోపు ధరావత్తు చెల్లించి రశీదును టెండరునకు జతపరచవలెను. మిగతా వివరములు కార్యాలయము పని చేయు వేళలలో తెలిసికొనవచ్చును.

వ. నెం.	వివరములు	ధరావత్తు రూ.
1)	పబ్లిక్ హెల్తు సిబ్బందికి [illegible] మరియు [illegible] (సౌండు) గడ్డతో కుట్టు కూలితో సహా 1989-90 సం॥కు దుస్తులు సరఫరా చేయుట.	300/-
2)	పబ్లిక్ హెల్తు సిబ్బందికి పాద రక్షలు సరఫరా చేయుట.	100/-

-యస్. వెంకటాచలం

కోవూరు 28.1.90 తేది — కార్యనిర్వహణాధికారి.

శివారెడ్డి పద్యాలు

ముఖ్యమంత్రి అనారోగ్యం

చెన్నా! నీ ఆరోగ్యము
చిన్నా సరిలేదన్న విషయము ఎవరో
అన్నారు, ఇదా కారణము
అన్నిటికి పుట్టినిల్లు ఆకాంక్ష!

వయసు కొచ్చినాక వస్తుంటవి పోతుంటవి
మాయరోగమ్ము తీసిమందలేదు
కావలెనంటె కొన్ని ప్రాణవాయువుల
హిమ్మవంతె పోనిపోవు మత్రి!

హెచ్చరిస్తున్నది, యేది యెదురైనదయ్యె
ఎక్కువైయున్న కలిసి మొక్కలాగె
పుట్టుచున్న, రోగపు యత్నంలంటపాల
బాగుపడుట, లేదు బాగుపడుట!

వద్దు అమెరికాకు వైద్యమ్ము కోసంగ
ఆయ్యేదేమిలేదు అమితఖర్చు!
రెస్టుతీసుకోండి చెన్నారెడ్డి, ఏ మంతు
అవసరంలు, శ్రీకి అన్నిటెలుసు!

పంచాయితీలు- మండలాలు

అడిగినోరికెల్ల అధికారముల ప్రసా
దించి, పదవులిల్ల పంచిపెట్టి
రైతు కూలి పామరస్వామ్ని చెడగొట్టి
రోదనవమ్ము, ఎంత దురదృష్టము!

ఏటికొచ్చినాక యింగితజ్ఞానమ్ము
పెద్దదైయ్యినాక పెరిగినాక
యెదిగినాక రాజకీయాలు సర్వత్ర
పంచిపెట్టు తంత్ర! ప్రతిది అతిరి!

ప్రభువు రామరావు పాలించె ఎన్నినాళ్ళ
మండలాలు, లేదు మంచిపెద్ద,
ఆశ కట్లకొరకు అన్యాయమైపోయె
యింతలోనె యెగిరి గంతుగొట్టె!

డాక్టరు గోపాలరెడ్డి

కలముకెట్టినారు కలకండలతిరాన,
పెదవివిప్పినారు అది గులాబి
పేరిచి పెద్దజేసి తెలుగాంధ్ర గోపాలు
సత్కరించె కేంద్ర సాక్షిమ్ము

జనవాణి

(3 వ పేజీ తరువాయి)

రెడ్డి తమ మునిసిపాలిటీ వ్యవహారాలతో సంయమనంతో వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు. మంత్రులెవ్వరూ హైదరాబాదులో విజేతలుగా మునిసిపాలిటీలను పట్టించుకునే తీరిక పుండకపోవచ్చు; కాని అవినీతి విలయతాండవం చేస్తున్న కావలి మునిసిపాలిటీ వ్యవహారాలలో ఎమ్మెల్యే యానాదిరెడ్డిగారిని చూస్తూ దూరంగా వుండమనడం అదే మంచి నిర్ణయమని సలహాయివ్వడం సమంజసంకాదు. కావలిలో మురికికాల్వల పేరునుంచి మునిసిపల్ టీచర్ నియామకం వరకు ప్రతిదీ ఓపెన్ సేల్‌గా నడుస్తున్న విషయం అందరికీ తెలుసు. ఈ విషయంలో మాత్రం రాజకీయ విభేదాలులేవు.

కాంగ్రెస్ కౌన్సిలర్ల మెజారిటీలోవున్న మునిసిపాలిటీలో ఇటువంటి నిర్వాకాలు జరుగుతుంటే చూస్తూసహించడం ఎమ్మెల్యేగారికి మంచిదా? అనవసరంగా ఆయనకు ఇవి చెడ్డపేరు తెచ్చిపెట్టవా? శాసనసభ్యుడే ఉదాసీనంగా వుండిపోతే, ఇక సామాన్యుడికి నోరెక్కడినుంచి వస్తుంది?

కావలి —'సుధ'

ఈయన అల్లుడైతే న్యాయమౌతుందా?

కోడలికి బుద్ధిచెప్పి అత్త తెడ్డునాకిన చందంగా వుంది, మన మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రవర్తన. కర్షక పరిషత్ చేర్మన్ పదవిని చంద్రబాబు నాయుడికి కట్టబెట్టారని ఎన్. టి. రామారావును అనరానిమాటలనడమే కాకుండా, కోర్టుకెక్కి యాగీచేసిన మంత్రిగారు. తన అల్లుడి దగ్గర కొచ్చేసరికి ఆ కాకరవారమే న్యాయమార్గమని భావించినట్లున్నారు. ఎన్ టి ఆర్ అధికారంలో వున్నప్పుడు నైరాం, క్యాంకు ఎన్నికలలో పైఎన్ ఆర్ కు ద్రోహంచేసి తన అల్లుడికి పదవి ఇప్పించారు; ఇప్పుడూ అనర్హుడుగా ప్రభుత్వం పెట్టేసినదాన్ని తిరిగి ప్రతిష్ఠించారు, ఇది బంధుప్రీతి కాదా? లేక రామునికి చేసేదే న్యాయమనుకుంటున్నారా?

నెల్లూరు -ఎస్. పి. రావు

టి. వి. ఎస్. సదన్‌లో మురుగునీరు

ట్రంకురోడ్డు, టి వి ఎస్ ...

మురుగునీటి మడుగు రతూరోతున్నది సతతాలకే నీరువస్తున్నాయి. ఆ వీధిలోని ఒక పెద్ద మురుగు కాలువను పూర్తిగా ఆక్రమించి బంకులు వేసే గతంలో, కట్టించేసేసీలులేక, కెట్టాకెదారం ఆర్తుపడి మురుగునీరు పొంగి ప్రవహిస్తున్నది నెలంతరబడి. ఈ పరిస్థితి కొనసాగుతున్నా మునిసిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఏమిటీ అన్యాయం?

నెల్లూరు — ఎల్. ఎస్. రాజా

టౌన్ బస్సులను జాతీయంచేయండి

చెన్నారెడ్డిగారు వచ్చీరాగానే విజయవాడ సిటీ బస్సులను జాతీయంచేసేశారు. అది రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలకు పాత్రమైంది. అటువంటి ఉపకారమే ఆయన నెల్లూరు పౌరులకు చేయాలని మనవి. నెల్లూరు ప్రైవేట్ టౌన్ బస్‌లలో అరవాళ్ల పడేబాధ అంతింత కాదు. బూతు పాటల క్యాసెట్లు, క్లీనర్లు కండక్టర్ల నిర్లక్ష్యమైన ప్రవర్తన చెప్పనలవికానివి. ఎమ్మెల్యే జకె రెడ్డిగారు ఆరిటిని అధికారంపై వత్తిడి తెచ్చి, కోడ్డుల అత్యంతరాలను సత్వరం పరిష్కరింప జేసి, నెల్లూరు పౌరులకు ప్రైవేట్ టౌన్ బస్సుల బాధనుంచి విముక్తి కల్గించమని మనవి.

నెల్లూరు —టి. ఎల్. సరస్వతిబాయి
జి. పుల్లమ్మ. శ్రీలక్ష్మికుమారి

రోడ్లో ఆవులు

నెల్లూరు రోడ్లలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్పిస్తూ, రోడ్లనే తమ విశ్రాంతి కేంద్రాలుగా మార్చుకున్న పశువులను ఏఅధికారి తొలగించలేకపోతున్నా రెందుకు?

నెల్లూరు — కె. బాలసుబ్రహ్మణ్యం

సంతపేట రోడ్లలో రైలింజన్ హారన్

నెల్లూరు సైకిలు పాలతోజాటు, మనుషులను ఎడుపులు బస్సాలనుకూడా తోలుతున్న హెచ్చరిక వ్యాను ఒకటి హారన్‌తో అందర్నీ అదరగొట్టిపారేస్తున్నది. దానికి బిగించింది మామూలు హారన్‌ కాదు. ఎలక్ట్రికల్ రైలింజన్ హారన్; డ్రైవరానుకుడు ...

రాకెట్‌లాగా పోతుంటాడు. ఇదివరలో రైలు డ్రైవరుగా పనిచేసివచ్చాడేమో తెలియదు.

అనవసర్మర్ధ, బేవిరోల, పశువులను బెదరగొట్టడానికి ఈ హారన్ వాడితే ఫర్వాలేదు; కాని సంతపేటలో, ఆస్పత్రి ఎదుట బడుల ముందు హారన్ ప్రయోగిస్తే జనం అదిరిపోరా! ఆర్ టి ఓగారూ. ఈ హారన్ లారీ రోడు మూయించలేరా?

నెల్లూరు -ఎస్. కె. ఆచార్యులు

కాశ్మీర్

(2వ పేజీ తరువాయి)

పిచ్చిపట్టినవారివలె విధ్వంసానికి పూనుకుంటున్న ప్రజలను అదుపుచేయడం సైన్యం తరం కావడంలేదు. వారిపై తుపాకీ పేల్చితే మరింత విధ్వంసకాండ జరుగుతున్నది; సహనంవహిస్తే పోలీసులు భయపడిపోయారని హేళనచేస్తున్నారు. తుపాకులు ధరించిన తీవ్రవాదులు తమ ముందు ఆడవాళ్ళను, పిల్లలను కవచాలుగా పెట్టుకొని పోలీసులపై తిరగబడుతున్నారు. పోలీసులు కాలిస్తే చచ్చేది అమాయక ఆడవాళ్ళు; తీవ్రవాదులు కాలిస్తే పోలీసులకు రక్షణలేదు. పోలీసు తుపాకులకు ఎవరైనా చనిపోతే, వారి శవదహనక్రియలు పేరిట కర్ఫ్యూను ధిక్కరించి ఊరేగింపులు జరిపి అల్లర్లుచేస్తున్నారు; వారిని నివారించబోతే, మళ్ళీ కాల్పులు, మళ్ళీ చావులు, మళ్ళీ ఊరేగింపులు, మళ్ళీ అల్లర్లు. తీవ్రవాదులకు కావలసింది అదే.

ఈ విషమ పరిస్థితులలో దిక్కుతోచక అల్లాడుతున్నారు పోలీసులు. పాకిస్తాన్‌లో శిక్షణ పొందివచ్చిన తీవ్రవాదులు కాశ్మీరీయుల మానసాలను కలుషితం చేసి పారేశారు. కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమనే మాటను ఎవరూ పొరపాటునకూడా బయటకుచెప్పడంలేదు. వారి దృష్టిలో భారతదేశం శత్రురాజ్యం; భారత సైన్యం, విదేశీ దురాక్రమణ సైన్యం; భారతీయ చట్టాలు వలసరాజ్యపు అంక్షలక్రిందలెక్క; భారతదేశంనుంచి విడిపోవాలనే ఉన్మాదావస్థలో వున్నారు అక్కడి ప్రజలు. వారికి తీవ్రవాదులు చెప్పిందే వేదం. తీవ్రవాదులను పాకిస్తాన్ ప్రభుత్వం రెచ్చగొడుతున్నది. ఈ ఏకాది పాకిస్తాన్ దేశభక్తిలో "ఆజాద్ కాశ్మీర్ అభివృద్ధికి" నిధులు కేటాయించారు. తీవ్రవాదుల సంస్థ జమ్ము కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్‌కు పాకిస్తానే స్థావరం. దాని నాయకుడు అమానుల్లాఖాన్ అక్కడినుంచే ఆదేశాలు జారీచేస్తున్నాడు. వారికి అష్టనీస్తాన్ తిరుగుబాటుదార్ల అండ వుంది.

భారత, పాకిస్తాన్ సరిహద్దుల్లో సైన్యం కంటబడని రహస్య మార్గాలనుంచి కాశ్మీర్ యువకులను పాకిస్తాన్‌కు తీసుకునిపోతారు; రెండుమూడు వారాలపాటు వారికి కఠినమైన శిక్షణ నిస్తారు; ఆధునిక తుపాకులు చేతిలోపెట్టి తిప్పి పంపుతారు.

తిరిగివచ్చిన తీవ్రవాదులు ప్రతిపక్షులం, ప్రతి పల్లెలో జనంతో కలిసిపోయి అరాచకాలు సృష్టిస్తున్నారు.

ఈ దారుణ పరిస్థితులలో కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని ప్రకటించే ఆత్మస్థైర్యం, మనోనిబ్బరం కల్గిన ఒకే ఒక నాయకుడు.శ్రీ ఫరూఖ్ అబ్దుల్లా మాత్రమే! కాశ్మీర్ పల్లెలలో ఆయనకు విశేష పలుకుబడి వుంది. ఎప్పటికైనా తీవ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టగల నాయకుడు ఆయనొక్కడే. కాని, వి. పి సింగ్ ఆయన్ను అధికారంనుంచి తొలగించారు. గవర్నర్ జగ్‌మోహన్ సమర్థుడైన పాలకుడే; కాని ముఖ్యమంత్రి ఫరూఖ్‌కు అదనం కాదు. వారిది పాత శత్రుత్వం. అయినా వి. పి. సింగ్ మాటమాత్రం చెప్పకుండా జగ్‌మోహన్‌ను కాశ్మీర్‌కు పంపారు. ఫలితంగా ఫరూఖ్ రాజీనామా చేశారు. ఇది తీవ్రవాదులు సాధించిన ఘనవిజయం.

కేంద్రహోంమంత్రి కుమార్తె కిడ్నాప్ దుర్ఘటనలో కరుడుగట్టిన తీవ్రవాదులను విడిచిపెట్టి- పెద్ద తప్పుచేశారు వి పి సింగ్; ఇది రెండవపొరపాటు. ఫరూఖ్ దిగిపోయిన తర్వాత తీవ్రవాదుల అరాచకం అదుపు తప్పిపోయింది. తెలిసో, తెలియకో చేసిన పొరపాట్లవల్ల వి పి సింగ్ చేజేతులా పరిస్థితిని విషమింపజేశాడు. పాకిస్తాన్ కాశ్మీర్‌ను అప్పజెప్పే రీతిలో ప్రవర్తించాడు.

(ఇండియా టుడే ఆధారంగా)

పంచాంగం

రథసప్తమి

2 తేది శుక్రవారము రథసప్తమి.

ముహూర్తములు

28 తేది విదియ ఆదివారం ఉదయం 11-15 గంటలకు మేషలగ్నమున వ్యాపారారంభ, వివాహములకు—

31 తేది పంచమి బుధవారం ఉదయం 8.31 గంటలకు కుంభలగ్నమున గృహారంభ, వ్యాపారారంభ, వివాహములకు—

ఫిబ్రవరి 1 తేది సప్తమి గురువారం రాత్రి 12.06 గంటలకు వివాహ, గృహప్రవేశములకు తులాలగ్నం సుముహూర్తము.

జనవరి తిథులు

మాఘమాసం-

27 శని పాడ్యమి రా 12.58 గం వ
28 ఆది విదియ రా 12.00 గం. వ
29 సోమ తదియ రా 10.38 గం. వ.
30 మంగళ చతుర్థి రా 8.50 గం. వ
31 బుధ పంచమి రా 7.00 గం. వ

ఫిబ్రవరి తిథులు

1 గురు షష్ఠి సా 4.46 గం. వ.
2 శుక్ర సప్తమి సా 2.45 గం. వ.

-స్వర్ణంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ

చెన్నపట్నం సన్మానాలలో నెల్లూరీయులదే పెత్తనం!

'ప్రేమ జిందాబాద్' చిత్రంలో ధర్మవరపు సుబ్రహ్మణ్యం, ఐశ్వర్య, రాజేంద్రప్రసాద్, సుధాకర్, కోట శ్రీనివాసరావు

మద్రాసులో ఏ సాంస్కృతిక ఉత్సవం జరిగినా పాలుపంచుకునేవారిలో తెలుగువారిలో ప్రధానంగా కనిపించేది నెల్లూరీయులే. మద్రాసు నుంగంబాక్కం సాంస్కృతిక అకాడమీ నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవం చివరి రోజున ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ పి. ఓబులరెడ్డి, సంగీతకళానిధి మహారాజపురం సంతానం, సుప్రసిద్ధ నర్తకీమణులు పద్మా సుబ్రహ్మణ్యం, చిత్రా విశ్వేశ్వరన్, ఇండియన్ బ్యాంక్ ఛైర్మన్ సి. ఎస్. గోపాలకృష్ణన్, టాక్సేషన్ రంగంలో నిష్ణాతులైన ఆడిటర్ అర్హులను కృష్ణగానసభ వారి సన్మానోత్సవ సందర్భంలో పట్టుశాలువాలతో సత్కరించారు.

> ఓబులరెడ్డి
> ఎ వి కె రెడ్డి
> సత్కారాలు

సాహితీవేత్త డాక్టర్ సి. నారాయణరెడ్డి 'జ్ఞానపీఠం' అవార్డును పొందిన సందర్భంగా సవేరా హోటల్ అధినేత ఎ. వి. కె రెడ్డి, వాణిజ్యవేత్త పి. ఎ. రమణయ్యరాజా ప్రభృతులు ఏర్పాటుచేసిన సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్లెమాల సుందరరామిరెడ్డి ప్రసంగిస్తూ, "జ్ఞానపీఠం పురస్కారానికి ముందే సి. నారాయణ రెడ్డి పండిత పామర జనరంజకమైన కవిగా ఎంతో ఎత్తుకు ఎదిగిపోయాడు," అన్నాడు. అనంతరం సి. నారాయణరెడ్డి కృతజ్ఞతలర్పిస్తూ, 'విశ్వంభర, మంటలూ-మానవుడు' వంటి కావ్యాలను రమణయ్యరాజా, ఎ. వి. కె రెడ్డిగార్లకు అంకితం చేయడంవల్ల వారియోగం తనకు అబ్బి జ్ఞానపీఠం అవార్డు లభించిందని చెప్పారు. ★

తుస్సుమన్న సంక్రాంతి చిత్రాలు!

ఇదివరకు ప్రతి సంక్రాంతికీ విడుదలయ్యే చిత్రాలలో ఒకటి రెండన్నా హిట్స్ అయ్యేవి. ఈ మారు విడుదలైన చిత్రాలన్నీ తుస్సుమన్నాయని మద్రాసుకు అందిన వార్త. నాగేశ్వరరావు, వాణిశ్రీల మూలంగా "రావుగారింట్లో రౌడీ" చిత్రం గుడ్డిలో మెల్లగా వున్నదట. బాలకృష్ణ నటించిన 'ప్రాణానికి ప్రాణం' కొన్ని కేంద్రాలలో ఆయన అభిమానులనే నిరుత్సాహపరచింది. సుమన్ నటించిన "కొండవీటిరౌడీ" గురించి ఎవరూ ఏమీ అనుకోవడంలేదట. సరే, ఇక "ఇన్‌స్పెక్టర్ రుద్ర" సంగతి సరేసరి. ఈ చిత్రాల గురించి సినిమా వారపత్రికలన్నీ ఎంతగొప్పగా రాశాయో!

చిత్రాల పేర్లమార్పు

నెల్లూరీయుడు ఎ. పరంధామరెడ్డి "కలదేవయాని" చిత్రాన్ని సి. ఎస్. రావ్ దర్శకత్వంలో నిర్మించి చాలాకాలమైంది. అది విడుదలకు ఇంకా నోచుకోలేదు. ఇప్పుడా చిత్రం పేరును "శుక్రాచార్య"గా మార్చాడు. బహుశా "విశ్వామిత్ర" ఖ్యాతిని దృష్టిలోవుంచుకొని కాబోలు. ఈ చిత్రంలో సత్యనారాయణ శుక్రాచార్యుడు.

హీరో మోహన్‌బాబుకూడా తనచిత్రం "మాఇంటి ధర్మరాజు" పేరును "మాఇంటి కథ" గా మార్చాడు.

రెండక్షరాల టైటిల్స్

గతంలో నోము, పూజ, నాగు, గుడు వగైరా రెండక్షరాలపేర్లతో కొన్ని చిత్రాలొచ్చాయి. ఇటీవల "శివ" హిట్ చిత్రం తర్వాత చాలామంది నిర్మాతలదృష్టి మళ్ళీ రెండక్షరాల టైటిల్‌మీదే పడింది. వెంకటేశ్‌తో తిక్కవరపు సుబ్బరామరెడ్డి తీయదలచిన చిత్రానికి మొదట 'ధర్మ' 'తేజ' 'సూర్య' అనుకొని, చివరికి 'సూర్య'నే ఖాయంచేశాడు. కృష్ణ నటించే ఓ చిత్రం పేరు 'విష్ణు'. కృష్ణరాజు నటించే స్వంత చిత్రంపేరు 'కల్కి'.

అభిమానుల ఆగడాలు

వెర్రి అభిమానంతో కొన్ని చోట్ల

> మద్రాసు
> సినిమా వార్తలు

కొంతమందేసే అరాచకాలను తారలు ఏ మాత్రం పట్టించుకోకపోవడం ఎంతైనా శోచనీయం. తమ అభిమానులు ఇతర ప్రేక్షకులకు లేనిపోని బాధలు కలిగించే రీతిలో ప్రవర్తించకూడదని హితవు చెప్పవలసిన అవసరం ఎతైనావుంది. గుంటూరు కృష్ణమహల్‌లో 'గాడుకురిద్దిక కాపురం' వందరోజులు ప్రదర్శింపబడినదినం రెండో ఆటకు వచ్చిన అభిమానులు చేసినగొడవ ఇంతా అంతాకాదు. బెంచి, కుర్చీ, బాల్కనీ తరగతుల క్లాసులలోనిజాదసైతం కుర్చీలను పెరగ్గొట్టి, సీట్లపైనున్న రెక్సిన్‌ను, నానా

—తరువాయి 11 వ పేజీలో

అక్కినేని, వాణిశ్రీల కోసమే ఈ చిత్రం చూడాలి !

రావుగారింట్లో రౌడీ

కోడి రామకృష్ణ దర్శకత్వంలో సాయి ప్రసన్న నిర్మించిన "రావుగారింట్లోరౌడీ" చిత్రంలో ఒక సంఘటన చూసిన తర్వాత కొన్ని ప్రశ్నలు ఎదురై వాటికి సమాధానాలూ తయారవుతాయి. ఆ సంఘటన ఏమిటయ్యా అంటే, హత్యానేరం క్రింద ఉరిశిక్ష విధింపబడి జైల్లోవున్న కోటిగాడు (సుమన్) అనే కిరాయిరౌడీని ఆనందరావు (అక్కినేని నాగేశ్వరరావు) అనే పబ్లిక్ ప్రాసిక్యూటరు జైలునుంచి రహస్యంగా తప్పించి తన ఇంట్లో వుంచుతాడు. రావు అలా చెయ్యకూడదు. ఎందుచేతనంటే రావుగారి కుటుంబానికి ఆ రౌడీ ఎంతో ద్రోహం చేశాడు. రావుగారి అల్లుణ్ణి కిడ్నాప్ చేశాడు. అంతేకాకుండా రావుగారిని బెదిరించాడు. ఇరవై అయిదు గంటల్లో ఊరొదిలి వెళ్ళకపోతే మీ అంతు తేలుస్తానని రావుగారిమీద ఆయన భార్య వాణి (వాణిశ్రీ) పీక ఉరుములు ఉరిమాడు. అట్లా రావుగారి కుటుంబంపై పగబట్టినవున్న రౌడీని రావుగారు జైలునుంచి తప్పించి తన ఇంట్లో తెచ్చిపెట్టుకోవడమేమిటి? ఈ సంఘటనతో ఇక్కడ కథ మంచి మలుపు తిరుగుతుంది. చక్కగా రక్తికట్టింది రౌడీని మంచివాడిగా మార్చటమే రావుగారి ధ్యేయం.

తనమీద హత్యానేరం మోపి జైలుకు పంపిన ముగ్గురు పెద్దమనుషులను నరుకుతానంటూ రంకెలు వేస్తాడు రౌడీ కోటిగాడు. ఒక పదిరోజులు మా ఇంట్లోవుండి ఆ తర్వాత ఎక్కడికైనావెళ్ళి ఏమైనా చేసుకోమని చెప్తాడు రావుగారు. ఒప్పుకుంటాడు రౌడీ; రావుగారి మంచితనం, ఆ ఇంట్లోని వాతావరణం రౌడీలో బంధాలు, అనుబంధాలు, మమతానురాగాలు మొలకెత్తిస్తాయి.

> చిత్ర సమీక్ష
> గ్రిద్దలూరు గోపాలరావు

రావుగారి దంపతుల పట్ల, రావుగారి కూతురు, మనమరాలిపట్ల అభిమానం కలుగుతుంది. ముగ్గురు పెద్దమనుషులు తనచేత కిడ్నాప్ చేయించింది రావుగారి అల్లుణ్ణేనని చివరకు తెలుసుకున్న రౌడీ ఆ ముగ్గురు పెద్దమనుషులను హతమార్చి రావుగారి అల్లుణ్ణి రావుగారికి అప్పగిస్తాడు. రావుగారి రుణం తీర్చుకుంటాడు.

కథావస్తువు చిన్నది. అందులోనూ మామూలుకథ అయినా ఈనాటి ప్రేక్షకుల అభిరుచికి సమంగా తూగేలా సన్నివేశాలు కల్పించి కోడి రామకృష్ణ చిత్రాన్ని నడిపించాడు. చురుగ్గా సుమన్ చేసిన రకరకాల ఫైట్లు, రజని, సుమన్‌లు జరిపిన శృంగార నృత్యాలు, రాజ్-కోటి సంగీతంలో తయారైన భావగర్భితమైన పాటలు ప్రేక్షకుల అభిరుచికి బాగా ఉపయోగపడతాయి.

పిటన్నికలన్నా చిత్రం నిలబడటానికి అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీలు చాలావరకు తోడ్పడ్డారు. ఒక దశాబ్దం తర్వాత ఇందులో ఇద్దరూ జంటగా నటించడం ఒక ప్రత్యేక ఆకర్షణ. పొద్దువాలిన ఈ వయసులోనూ ఈ జంట ముద్దుగా కనిపించారు. తమ నటనలోని అగ్రశ్రేణి అనుభూతి, అనుభవం మాసిపోలేదని మూలపడిపోలేదని చెక్కుచెదరలేదని నిరూపించారు. క్లైమాక్సులో నాగేశ్వరరావు చేతులతో, చేంతో వాణిశ్రీ శరీరాన్నిస్పర్శించిన సొంపులోను, వాణిశ్రీ తన వలపుచూపులతోను నాగేశ్వరరావు శరీరాన్ని నిమిరిన ఇంపులోను అద్భుత కల్పన, అపురూపభావన ప్రకాశించాయి. పీటర్గికోసమే వచు కొన్ని చిలిపిమాటలు ప్రాకాడా అనిపిస్తుంది.

మొత్తంమీద చిత్రం బాగుంది చిత్రం మొత్తంమీద నాగేశ్వరరావు, వాణిశ్రీ జంట ఎంతో బాగుంది. ★

నటి 'కనక'పై నిర్మాతలు, కార్మికుల ఆంక్ష

"విశ్వామిత్ర" చిత్రంలో సీతగా నటించే దేవిక కుమార్తె కనక నటించిన తొలిచిత్రం తమిళం. అది ముఖ్యంగా ఇళయరాజా సంగీతంవల్ల హిట్ అయింది. దానితో ఆ క్రెడిట్ అంతా తనదేనని విర్రవీగిపోయింది కనక. రెండో చిత్రం నుంచి షూటింగ్‌లకు సకాలానికి హాజరవడం మానేసింది. నిర్మాతలను ఎన్నో ఇబ్బందులు పెట్టింది. ఈ దురుసుప్రవర్తన నటి శ్రీప్రియ దర్శకత్వంలో తయారయ్యే ఓ తమిళ చిత్రంలో పరాకాష్ఠకు చేరుకుంది. ఈ విషయమై ఫిలిమ్ ఛాంబర్ యాక్షన్ కమిటీతీసుకున్న నిర్ణయాన్నికూడా కనక, దేవిక ఖాతరుచేయపోవడంతో మద్రాసులోని కీలకచలనచిత్రకార్మికసంఘాలసభ్యులు కలిసికట్టుగా కనక నటించే షూటింగ్‌లలో పాల్గొనకూడదనే నిర్ణయానికి వచ్చారు. అయినా, ఆ తారలోగాని, ఆమె తల్లిలోగాని ఎలాంటి మార్పు కానరాలేదు. క్షమాపణ కోరుకుని, ఇకుపైన ఇలాంటి ఇబ్బందులు కలిగించనని హామీ ఇస్తేగాని, కనక ఇక చిత్రపరిశ్రమలో నిలదొక్కుకోవడం కష్టం. దేవిక అలనాటి నటి. ఆ రోజుల్లో తారలలో క్రమశిక్షణఎట్లావుండేదో ఆమెకు తెలియనిదికాదు. తన కూతురికి బుద్ధి చెప్పదలచుకోయి, ఆమెనే వెనకేసుకొచ్చి, ఆమెతలవిషపుత్తునే జగ్గిహాలుచేయడం ఎంతో శోచనీయం. ★

పినాకినీతీరం

(2వ పేజీ తరువాత)

...బాన్ని స్థిరంగా నిలబెట్టిందివారే. కాని పాపం, పినాకూ ఒక చిన్నవరదని కూడా ఎదుర్కొనలేని అవ్యవస్థకి తోడుకో లేదు అయిది! స్వాతంత్ర్యం... అనవదిలే విదుదవ్వకే పదును చెందేవారు. ఆ కోట వద్దుటికి గోపాలరెడ్డి వద్ద ఆది పెద్ద కీర్తికయ్యవ్ వార్త ప్రకటిస్తే కావలిలోని పాతకులు వి. గోపాలరెడ్డి అమరోదాలి గంలో విజయవాడ పంగిపిటి మోహన రంగారావు హత్యానంతరం తర్వాత వైపవార్తల్ని చికి ఆయన పేరును మక్త సరిగా 'రంగా' అంటూ శీర్షికలో పేర్కొం టూ చివని దినపత్రికలు. ఆంధ్రదేశంలో ఆదార్య ఎన్ జి రంగా ఒక్కరే రంగా ప్రసిద్ధుడుగాని మరొకడుగాదు. అటు వంటిది రంగారావును రంగా అని పేరి పెట్టేపరికి పాఠకులకు తికమకగా వుండింది. అంతేందుకు; మొన్నటి శాసనసభ ఎన్నిక లో ఒక నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి తమవాడైన కారణంగా మూడు కాలాల నిడివిన అతని పేరును ప్రకటిం చిన ఒక దినపత్రిక. ఇటువంటివాటిమీద 'అభిమానం' వరవ!

ఏమైనా వ్యక్తిత్వంపాయిని, విషయాంకు మించిన ప్రాధాన్యంతో వార్తలను ప్రకటించే ఆనారోగ్యకరమైన అప్రమాణిక మైన సాంప్రదాయానికి దినపత్రికలు వ్యక్తిచెప్పడం బాగుంటుంది. ఆమీరా రైతు ఎవ్వరూ ఇట్లా చేయలేరంటారా అనవచ్చు! తెలియకుండా చేసివుంటే మేము క్షంతవ్యు లమే!

ఎందుకు ఈ ఎన్నికల తప్పుడు ఖర్చుల పట్టికలు?

ఎలక్షన్ ఖర్చులకు పరిమితులు విధించడం, ఖర్చుల పట్టికలను నెలరోజులలోగా సమర్పించాలని నిర్బంధించడం అభ్యర్థులను తప్పుడోళ్ళను చేయడానికి, అవి కార్లకు పని పెంచడానికి; ఆత్మవంచన, పరవంచనకు ఆస్కారం కల్గించడానికి తప్ప — ఈ దండగమారి వ్యవహారం మరెందుకు చెప్పండి! గాంధీజీ మనుమడని గంభీర వర్తిదారు జరిగిన రాజీవ్‌గాంధీ ప్రత్యర్థి రాజమోహన్ గాంధీ తన ఎన్నికల ఖర్చులను నిజాయితీగా ఇచ్చివుంటా డనుకోగలమా? దేశాన్ని మరమ్మతు చేయడానికి అవతారమెత్తానని చెప్పుకునే నేషనల్ ఫ్రంటు అధ్యక్షుడు ఎన్. టి. రామారావు, జనతాదళ్ అధ్యక్షుడు — ప్రధాని వి. పి. సింగ్, హర్యానా గవర్నరును ధిక్కరించి, తనస్థానంలో ముఖ్య మంత్రిగా తన కొడుకుచేత ప్రమాణ స్వీకారం చేయించి ప్రజాస్వామ్యానికి కొత్తభాష్యం చెప్పిన ఉపప్రధాని దేవీలాల్ తదితరులు ప్రముఖ భాగస్వామ్య పార్టీ నాయకమ్మన్యులందరు తప్పుడు లెక్కలుకాకుండా పెట్టినఖర్చు పెట్టినట్లుగా తమపరదారనుకోగలమా? సాక్షాత్తు చీఫ్ ఎలక్షన్ కమీషనర్ పేరశాస్త్రి పోటీచేసినా ఇంతే! అటువంటప్పుడు ఎలక్షన్ ఖర్చుం ప్రస్తావనలేకుండా చేయడంమాని, అభ్యర్థుల ఖర్చుల పరిమితం తొలగించాలని అది పిచ్చిపిచ్చి ఆలోచనలు చేయడం అవివేకంకాదా! ఆత్మవంచనకాదా! అభ్యర్థులు పెట్టినా, ప్రభుత్వం పెట్టినా, మరొకరు పెట్టినా అయ్యేఖర్చేమో అయితీరు తుంది; మన ప్రజాస్వామ్యం మరో వంద సంవత్సరాలు గడచి, ధనికులు దరిద్రు లనే తారతమ్యంలేని సమాజం ఏర్పడి నప్పుడుతప్ప ఏలోగా బ్రహ్మదేవుడు కూడా ఎలక్షన్ ఖర్చులను అరికట్టలేడు!

ఎలక్షన్ రిటర్న్సు ఎంత హాస్యాస్పదంగావుంటాయో మన జిల్లా అభ్యర్థులు సమర్పించినవాటినిబట్టే తెలుస్తుంది ప్రతు త్యానికి చూపించే ఎలక్షన్ ఖర్చులు ఫర్సు టిగా అని అందరికి తెలుసు; కాస్తేమిటాదు. కాని మరీ ఇంత బరితెగిస్తారని నామటుకు నాకుతెలియదు. ఎలక్షన్ ఖర్చు ఒక్క రూపాయ ఇర్చారని పాపం శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఒక్కరినే విమర్శించాము. అటువంటి పెద్దలు ఇంకా వున్నారని మొన్ననే తెలిసింది. అటువంటివారు కాంగ్రెస్‌లోనేకాదు, ఆదర్శాలువల్లించే ప్రతిపక్షాలలోకూడా వుండడం విశేషం. కాంగ్రెస్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డికి ఖర్చయింది రూ 261 లట! అంటే గజ్జెకట్టే నదిపాటలు రూ 250 నామినేషన్ ఫారాలు ఒకరూపాయ అన్న మాట; ఇంతకుమించి చిల్లిగవ్వ ఖర్చు కాలేదు! ఆల్లూరు ఎం ఎల్.ఎ. శ్రీ విష్ణువర్ధన రెడ్డికూడా రూ 251 లకే లెక్క ఇచ్చారు. ఈయనకు డిపాజిట్ పోలేదు; అటువంటప్పుడు ఆ మొత్తాన్ని ఎందుకుచేర్చారోమరి!

ప్రతిపక్షాల విషయానికొస్తే అల్లూరు సి. పి. ఎం. అభ్యర్థి శ్రీ జక్కా వెంకయ్య ఖర్చుపరచింది రూ 1.25 లు మాత్రమే; తన ఎలక్షన్ ఖర్చంతా గ్రామీణజనం బెను బోర్చు భరించారని చెప్పలేదు! వెంకయ్య గారు నిరాడంబరుడనే సందేహం లేదు. కాని లెక్క నమ్మేట్లుగా వుండాలి గదా! ఆత్మకూరు బి. జె. పి. అభ్యర్థి శ్రీ ఆంజనేయ రెడ్డికి ఖర్చయింది రూ 950.40 లట. మోటారుసైకిల్ వెనక కూర్చొని తిరిగినా ఇంత తక్కువ వుతుందా? మిత్రులు టి. రమేష్‌రెడ్డి, సి. వి. శేషారెడ్డిగారలు ఖర్చులు పదివేలకు మించకుండా పొదుపుసూత్రాన్ని పాటించారు!

నలభైతొమ్మిది వేలవరకు శాసనసభ అభ్యర్థులు ఖర్చులు చూపించుకోవచ్చు. ప్రభుత్వం అనుమతించినదానికి లోబడి ఎంత ఎక్కువ నిజాయితీ చూపగలిగితే అంతవరకైనా ఎందుకు ప్రదర్శించకూడదు? యానాదిరెడ్డి, రామనారాయణ రెడ్డిగారలు నయం!

ఎలక్షన్ ఖర్చు లెక్క దాఖలుచేయమనే నిర్బంధపు నిబంధన మంచివారిని జేహాలకు చేస్తున్నది ప్రభుత్వం. ఖర్చుం పరిమితిని రద్దుచేయడమే వాస్తవికమైన విధానమవుతుంది.

మునిసిపాలిటీ

(4వ పేజీ తరువాత)

రెడ్డి తెలివిగా జి. ఓ. తాగించుకుని తప్పించుకున్నారు.

ఆ తర్వాత మూడుగంటలపాటు ఒకటే వరస అవమ్య ఒకప్పుడి కౌన్సిల్ సమావే శాన్ని చేపల మార్కెట్‌తో పోలిస్తే. కాని ఇప్పటి పరిస్థితిచూస్తే, ఈ పోలిక చేపల మందే చేపల మార్కెట్‌ను చిన్నబుచ్చిన పోతుందేమోననిపిస్తుంది ఎవరు మాట్లాడు తున్నారో, ఏమి మాట్లాడుతున్నారో, ఎందుకు మాట్లాడుతున్నారో ఎవరికీ తెలి...

జె కె రెడ్డి తెలిపివేస్తున్న కౌన్సిలర్ శ్రీ శ్రీనివాసులురెడ్డి ఏదో ప్రజాసంబంధమైన తదనంతరం ఆరవ్న వదనవివ్వకుండా చేయడానికి గంట సమయం వృధా అయి పోయింది.

జె కె రెడ్డి అసెంబ్లీ సమావేశాలలో వున్న సమయంలో కౌన్సిల్ మీటింగ్ జర పడం తగదన్నది శ్రీనివాసులురెడ్డి వాదం; ఇందుకు ఛేర్మన్ అంగీకరించలేదు. శ్రీని వాసులురెడ్డికి వ్యతిరేకంగా కౌన్సిలర్లలో అధికులు అగుపించారు. శ్రీ కె వి రామన రెడ్డి మాత్రం ఈ అంశాన్ని సమర్థించడానికి తమా గందరగోళం సృష్టించి, మైకువిరగగొట్టాడు. చివరకు శ్రీనివాసులురెడ్డి మాట్లాడకుండానే కూర్చోవలసివచ్చింది.

ట్రాక్టర్ల ఉదంతంపై విజిలెన్స్‌దర్యాప్తు విరమించి, సభాసంఘం నియమించాలన్నది కౌన్సిలర్ల కోర్కె. బి జె పి, సి పి ఎం; తెలుగుదేశం, కాంగ్రెస్‌లలో అధికులు అదే కోరారు. విజిలెన్సు దర్యాప్తు చేస్తే, ఎందుకు పీడుభయపడిపోతారని ప్రశ్నించారు చేశారు. గంటా, రెండు గంటలు దీనిపైన చర్చ, రాద్ధాంతం జరిగాయి.

చివరగా శ్రీ రమేష్‌రెడ్డి సమాధానం; ఆయనొక గంటసేపు ఉపన్యాసం రూపంలో మాట్లాడారు కొన్ని 'అపరిపక్వ శక్తులు' తనకు చెడ్డపేరు తేవడానికి ఈ గందరగోళం సృష్టిస్తున్నాయని, పత్రికల ద్వారా ప్రజలలో అపోహలు సృష్టిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ ఉదంతంలో అవినీతిజరిగిందని, అందువల్ల దీనిపై విజిలెన్సు దర్యాప్తు జరపాలన్న తన నిర్ణయంలో మార్పులేదని ప్రకటించారు.

ఈ ట్రాక్టర్ల కొనుగోలు చేసిన మాట వాస్తవమేనని, వారికి చిల్లిగవ్వ చెల్లించలేదని; కౌన్సిల్ ఆమోదం లేకుండా పనిచేయించారన్నది సాంకేతిక లోపమైనప్పటికీ, ఇటువంటి రిపైర్ ఎస్టిమేట్లు ఈ మూడేళ్ళలో వందలాదిగా కౌన్సిల్ ఆమోదించివుందని, ఇది కొత్తేమీ కాదని రమేష్‌రెడ్డి వాదన. బిల్లులు చెల్లించక ముందే దుర్వినియోగమెట్లా జరుగు తుందంటారు ఛేర్మన్!

దిక్షితులు వో టీ ను ఇచ్చిన కౌన్సిలర్లకు ఇదొక పెద్ద షాక్! వెంటోజాం పాటు నానారభసపట్ల దిక్షితులు ఉన్నా తమసూచనలు విన్పించుకోకుండా పార దర్శ వస్తే కొత్తగా నిర్ణయించడమేమిటని కౌన్సి లర్లు దిన్నబుచ్చుకున్నారు. అంతమాత్రా నికి ఈ సమావేశం జరపడం దేనికన్నది ప్రశ్న. తన సమాధానం చెప్పుకోవడానికి, కౌన్సిలర్లలో తన బలాన్ని నిరూపించు కోవడానికి దిక్షితులు మీటింగును వేదికగా వాడుకున్నారు రమేష్‌రెడ్డి.

అధికార్లకూ అనవసర యాతనకల్పిం చారు సీలుచేసిన ఫైలును జాగ్రత్తగా తిరిగితెచ్చి పనిమీద కలెక్టరుగారు తమ ఆర్ డి ఓ శ్రీ టిపోర్‌ను, ఎం ఆర్ ఓ శ్రీ శ్రీహరిదాసును సమావేశానికిపంపారు. వారిద్దరూ అనగా గంటలపాటు గోళ్ళుగిల్లు కుంటూ కూర్చోవలసివచ్చింది. వారంత ఓపికగా తమసమయం వృధాచేసుకుంటే ఆ ఫైలును సీలువిప్పకుండానే తిప్పి పంపారు. ★

నెల్లూరు సంగతులు

(4వ పేజీ తరువాత)

నెల్లూరులో కాలుష్య నివారణకు ఒక కార్యక్రమం రూపొందించే నిమిత్తం కమిటీని నియమించాలని సమావేశం తీర్మా నించింది.

సవరణ

ఈ శీర్షికలోని వాతావరణ కాలుష్యం వార్తలో పెద్దపొరపాటు జరిగింది; డాక్టర్ రాజారెడ్డిగారి ప్రసంగం మధ్యలోని కొన్ని వాక్యాలు ఎగిరిపోయాయి వాటిని దిగువ ఇస్తున్నాము. 'చెట్లను విచక్షణారహితంగా నరికివేయడంవల్ల' అనే వాక్యం నుంచి ఇవి ప్రారంభమౌతాయి జరిగిన పొరపాటుకు విచారం వ్యక్తం చేస్తున్నాము.

—సంపాదకుడు

''వల్ల కార్బన్ డయాక్సైడ్ వాయు పరిమాణం పెరిగి, ఉష్ణోగ్రత అధికమై ధృవ ప్రాంతాలలోని మంచు కరిగి, భూప్రాంతాలు జలమయమయ్యే ప్రమాదముందని, అందువల్ల చెట్ల పెంపకాన్ని విస్తృతం చేయాలని ఆయన కోరారు.

జనవిజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సి. సుబ్రహ్మణ్యం నెల్లూరులో వాతావరణ, జల కాలుష్యాలవల్ల బ్రాంకైటిస్, ఆస్మా''

డి వై ఎఫ్ ఐ ఆటలు

సంక్రాంతి సందర్భంగా డి వై ఎఫ్ ఐ కార్యకర్తలు జాలాజీనగర్‌లో ఆటలపోటీలు నిర్వహించారు. మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ తన్నం బసవయ్య పోటీలు ప్రారంభించారు నిర్వాహకుడు శ్రీ ఒట్టూరు మస్తానయ్య మాట్లాడారు. 800 మంది క్రీడాకారులు పోటీలలోపాల్గొన్నారు. వెయ్యిమందికిపైగా ప్రేక్షకులొచ్చారు. సింహపురి ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ సంస్థ బహుమతి ప్రదానం చేసింది.

క్రికెట్‌లో శ్రీ కె వి కృష్ణ, పి. దశరథరామిరెడ్డి టీములు; చెడుగుడు పోటీలో పి వెంకటేశ్వర్లు, కె కృష్ణకిశోర్ టీములు విన్నర్స్, రన్నర్స్ బహుమతులు గెల్చు కున్నాయి

ఒమ్మిన సుబ్రహ్మణ్యం వి జి పి గార్డెన్స్ కోరిక

కృష్ణాపట్నం, గంగపట్నం గ్రామాల మధ్య వంద ఎకరాల స్థలం లీజుకిస్తే మద్రాసు వి జి పి గార్డెన్స్ మాదిరి పిక్నిక్ సెంటర్ తయారుచేస్తామని, శ్రీ ఒమ్మిన సుబ్రహ్మణ్యం చెప్తున్నారు. నెల్లూరుజిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ...

...అభివృద్ధిచేస్తామన్నది ఆయన ప్రతిపాదన.

ప్రతిపాదన బాగానేవుంది నెల్లూరు జిల్లాలో కలపరోజులలో సరదాగా గడప డానికి తగినస్థలమే లేదు. నరసింహులు కొండ, పెంచలకోన, మైపాడుబీచ్ వంటివి ప్రభుత్వపు నవతిరల్లి ప్రేమకు బలైపో యాయి మైపాడ్ బీచ్‌ను అభివృద్ధిచేసినా నెల్లూరుటౌన్ వాసులకు పెద్ద పర్యాటక కేంద్రం అవుతుంది ప్రైవేటు రంగంలో టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం సమ్మతిస్తే ఒమ్మిన సుబ్రహ్మణ్యంగారిది లాభ దాయకమైన ప్రతిపాదనే!

కోదండరామపురం నవోదయ మిత్రమండలి

కోదండరామపురంలో, నవోదయ మిత్రమండలి అనే యువజన సేవా సంస్థ స్థాపించారు. పౌరసమస్యల పరిష్కారానికి కృషిచేయడంతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఈ సంస్థ కార్యకలాపం. సంస్థ కార్యవర్గానికి అధ్యక్షుడుగా శ్రీ ఎ. కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ జి. శేషయ్య, కార్యదర్శిగా శ్రీ వి శ్రీనివాసులురెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీ కె. రామానాయుడు, కోశాధికారిగా శ్రీ డి నాగేశ్వరరావు ఎంపికైనారు.

కార్యవర్గ సభ్యులుగా శ్రీ ఎం చంద్రా రెడ్డి, సి. హెచ్. గోపాలకృష్ణమూర్తి, జి. సుధాకర్, ఎ నాగరాజు, బి. శ్రీనివాసులు, సిహెచ్. గురవయ్య, జి సుబ్రహ్మణ్యం, ఎస్. మల్లికార్జునరావు నియమితులైనారు.

జకీర్‌హుసేన్ నగర్ విద్యాకేంద్రం వార్షికోత్సవం

జకీర్‌హుసేన్ నగర్‌లోని అనియత విద్యాకేంద్రం ప్రథమ వార్షికోత్సవం 16 తేది జరిగింది; ప్రాజెక్టాఫీసర్ శ్రీ ఎ. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సర్వోదయ డైరెక్టర్ శ్రీ అంకోజీరావు మాట్లాడారు. విద్యాకేంద్రం టీచర్ శ్రీమతి విమల విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు.

ఎ. సి. స్టేడియంలో క్రీడల మంత్రి

యువజన సర్వీసులు, క్రీడల మంత్రి శ్రీ వి హనుమంతరావు 20 తేదీ అనుకోకుండా నెల్లూరువచ్చి, ఎ సి స్టేడియం సందర్శించారు. స్టేడియం అభివృద్ధికి కేటాయించిన 31 లక్షలలో 16 లక్షల రూపాయల పనులు మాత్రం జరిగాయని...

...రాయన. నెల్లూరులో 25 లక్షల ఖర్చుతో ఒక ఇండోర్ స్టేడియం నిర్మించే ప్రతిపాదన వుందని చెల్లడించారు.

ఎమ్మెల్యేలు శ్రీ సి. వి. శేషారెడ్డి, శ్రీ శ్రీ పసల పెంచలయ్య మంత్రిని నెల్లూరులో స్వాగతించి, సాగనంపారు.

మహతి సంగీత విద్యాలయం వార్షికోత్సవం

నెల్లూరులోని మహతి సంగీత విద్యాలయం ద్వితీయ వార్షికోత్సవం 15 తేది వేద సంస్కృత పాఠశాల ఆవరణంలో జరిగింది ఇదేసందర్భంగా త్యాగరాజస్వామి 148 వ వర్ధంతికూడా జరిపారు.

రిటైర్డ్ జిల్లా జడ్జి శ్రీ కె పి నారాయణరావు, రియల్ ఎస్టేట్ వ్యాపార సామ్రాట్ కె ఎల్ నారాయణ, మాజీ జిల్లా కలెక్టర్ శ్రీ టి మునిరత్నం, విద్యాలయం ప్రిన్సిపల్ శ్రీ కె. ఈశ్వరరావు, శ్రీ హెచ్ ఎస్ వి కె రంగారావు, శ్రీ హెచ్ ఎస్ ఎల్ వి రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీమతి బి టి సుందరమ్మగారి శిష్యబృందంచే వీణకచేరి, శ్రీమతి లక్ష్మీప్రసూన గాత్రకచేరి, శ్రీ మారేశ్వరకుమార్ వీణకచేరి, డాక్టర్ ఎన్. సాయినాథ్ గాత్రకచేరి, శ్రీ ఎన్ వి రమణయ్య బృందం భరతనాట్య ప్రదర్శన వంటి కార్యక్రమాలు జరిగాయి. సభకు శ్రీ ఎన్ వి రమణయ్య వందనాలుచెల్లించారు.

ఎఫ్ సి ఐ ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్

భారత ఆహారసంస్థ ఉద్యోగుల రిక్రియేషన్‌క్లబ్ కార్యవర్గానికి ఇటీవల ఎన్నికలు జరిగాయి ఎన్నికల సమావేశాన్ని ఎఫ్. సి. ఐ డిస్ట్రిక్టు మేనేజర్ శ్రీ ఎ. హరికృష్ణ అధ్యక్షించారు.

క్లబ్ ఉపాధ్యక్షుడుగా శ్రీ వి. ఆదిశేషు, కార్యదర్శిగా శ్రీ బి వెంకటేశ్వర్లు సాంస్కృతిక సహాయ కార్యదర్శిగా శ్రీ సిహెచ్ [illegible], క్రీడల సహాయ కార్యదర్శిగా శ్రీ ఎన్. జగదీశ్వర్లు, కోశాధికారిగా శ్రీ డి ప్రభాకర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీ గౌస్‌బాషా, జి. [illegible] శాస్త్రి, శ్రీ [illegible], జి రామనరావు, సిహెచ్. శ్యామసుందర్, జె అబ్రహం, ఎ. శ్రీనివాసులు, ఆడిటర్‌గా శ్రీ బి సుబ్బరాయుడు ఎంపి...

జాయింట్ ఆజాద్ గ్రహీత నీ నారాయణరెడ్డిని మద్రాసులోని వసు హోటల్‌లో సత్కరిస్తున్న సవేరా అధినేత ఎ. వి. కె. రెడ్డి

సణుగుడు

(4 వ పేజీ తరువాయి)

[illegible]

గ్రంథసమీక్ష

(4వ పేజీ తరువాయి)

[illegible]

సినిమా

(9 వ పేజీ తరువాయి)

[illegible]

కృష్ణ ఆకాశవాణి

[illegible]

నెల్లూరు జిల్లా కోర్టులో

A T A No 20/89

K Venugopala Reddy -Ap;elent

Vs.

Udayavarlu Sannidi
Nawabpet, Nellore-2
Represented by its
Hereditary Trustee
P. Ranga Charyulu
(Land Lord) -Respondent

Sub Service Notice

రెస్పాండెంటు యొక్క

Udayavarlu Sannidi
Nawabpat Nellore-2
Represented by its
Hereditary Trus'ee
P. Ranga Charyulu

-అనువారికి

[illegible] 58/81, [illegible] Sub Service [illegible] 31-1-90 [illegible] 10-30 [illegible]

—T శ్రీహరి,
Appelents Advocate

విజయవాడ 1వ అ॥ డి॥ ము॥ కోర్టులో

O S No 1075/1986

E P No 204/1989

[illegible] -డి.హో.

and

1. రామిరెడ్డి [illegible]
2. రామిరెడ్డి [illegible]
3. రామిరెడ్డి [illegible]

వేలం ప్రకటన

[illegible] 14-2-90 [illegible] 10-30 [illegible] 54/3 [illegible] 54/8 [illegible] 4.05 [illegible] 8.55 [illegible] రూ. 80,000/- [illegible] 98,000/- [illegible] 19-6-1989 [illegible] 10 070/- [illegible]

సంస్మరణ



డాక్టర్ కేతిరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారు

Dr. K. C. REDDY

B. Sc. (Hons), M. Sc, Ph. D., M. I. A. W. S.,
Registrar - Central University - Hyderabad

స్వర్గస్తులై రెండు సంవత్సరాలు గడిచింది.

26-1-1990 తేది ద్వితీయ వర్ధంతి

వారిని ప్రేమ, గౌరవాలతో సంస్మరిస్తున్నాము.

కేతిరెడ్డి వెంకటశేషమ్మ - తల్లి
చాడ రామ్ విజయశ్రీ M. Tech - కుమార్తె
కేతిరెడ్డి వేణీశ్వర్‌రెడ్డి Canada - కుమారుడు
కేతిరెడ్డి రామకోటారెడ్డి - తమ్ముడు
కేతిరెడ్డి కళాధర్‌రెడ్డి, కేతిరెడ్డి శశిధర్‌రెడ్డి - తమ్ముడి కుమారులు

కేతిరెడ్డి సుజాతమ్మ - భార్య
డా. చాడ సీతారామిరెడ్డి Ph. D. USA - అల్లుడు
కేతిరెడ్డి రామ్‌సాయిరెడ్డి - కుమారుడు
కేతిరెడ్డి ఉష - మరదలు